# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

## The Bombay Andhra Mahasabha & Gymkhana

సంపుటి - 80 సంచిక - 06 ఆగస్టు - 2014


తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం



సమస్త భారతీయులందరికీ

**వినాయక చవితి**

**శుభాకాంక్షలు**



**మహారాష్ట్ర ప్రథమ పౌరుడు,**

**తెలుగు బిడ్డకు ఘనస్వాగతం...!**



Advt.

# Sri Sai Enterprises

**CIVIL, ELECTRICAL ENGINEERS & CONTRACTORS**

**(An ISO 9001: 2008 Certified Company)**



Prop. Kasi Reddy

Tel. (Off.): 022 6525 0965
Telefax : 022 2781 0463
Mob. : +91 93236 40922

**Off.: Shop No. 14, Shivshankar Bldg.-II, Sector - 15**
**Plot No. 17, Sanpada, Navi Mumbai - 400 705**

**E-Mail: srisai_kreddy@yahoo.co.in**
**Website: www.srisaikreddy.com**

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

## The Bombay Andhra Mahasabha & Gymkhana


10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832

E-mail: mahasabha@gmail.com Web: www.thebombayandhramahasabha.com


# దర్పణం


అధ్యక్షులు / సంపాదకత్వం

**సంకు సుధాకర్**

ప్రధాన కార్యదర్శి / సహకారం

**యాపురం వెంకటేశ్వర్**

పదాధికారులు

**అనుమల్ల రమేశ్**
ఉపాధ్యక్షులు, పరిపాలనా శాఖ

**గట్టు నర్సయ్య**
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక శాఖ

**నడిమెట్ల యెల్లప్ప**
ఉపాధ్యక్షులు, సాహిత్య, జింఖాన

**రాపెల్లి పరమేశ్వర్**
కోశాధికారి

**యెలిగేటి రాజ్‌కుమార్**
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా శాఖ

**శ్రీమతి రాధామోహన్**
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక శాఖ

**వేముల మనోహర్**
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, జింఖాన

**ఏ.వి. నాగేశ్వరరావు**
పి. ఆర్. ఓ.

**బడుగు విశ్వనాథ్**
సహాయ సంపాదకులు

సమన్వయ సంపాదకులు

**సంగెవేని రవీంద్ర**

సంపాదక సలహాదారులు

**ఏ. మల్లికార్జునరెడ్డి**

సహ సంపాదకులు

**డా॥ పాము మనోహర్**


## ఒక మాట

మహాసభ సభ్యులకు, శ్రేయోభిలాషులందరికీ నమస్కారం...!

**పగులగొడితె ఏమొస్తది**
**చెదిరిపోయే జీవకణాలు తప్ప**
**ఉడకబెడితే ఏం మిగుల్తది**
**గడ్డకట్టిన లాలిత్యం తప్ప...**

అన్నారు ఆచార్య డా॥ ఎన్.గోపిగారు.

మనిషి జీవితం సంక్లిష్టాలమయం. సంయమనం, సభ్యత, సంస్కారం లాంటి అత్యంత అనివార్య జీవన ఆయువుల్ని ఆసరాగా చేసుకొని క్రమశిక్షణతో సాగినప్పుడే మనిషి జీవితం ఆదర్శప్రాయంగా మారుతుంది. తెలుగువారు కళా ప్రేమికులు, భాషాభిమానులు, సభ్యత సంస్కారాలను అమితంగా ప్రేమించేవారు.

అందుకే పరాయి గడ్డపై ఎనిమిది దశాబ్దాల క్రితమే కొందరు తెలుగు ప్రముఖులు తెలుగు భాష, సాహిత్యం, సంస్కారం, కళా, సంస్కృతుల పరిరక్షణ కోసం ఆంధ్రమహాసభను స్థాపించారు. అదే సాంప్రదాయాన్ని కొనసాగించేందుకు మా వంతుగా మేం ప్రయత్నం చేస్తున్నాం.

సంయమనం లోపించడం వల్ల మానవజీవితం అప్పుడప్పుడు సంక్లిష్టంగా మారుతుంది. లక్ష్యసాధనకు అనుకోని అడ్డంకులు ఏర్పడతాయి. సహజంగా పొదుగు తర్వాత పగలాల్సిన గుడ్డు అప్పుడప్పుడు బలవంతపు పగులుకు గురవుతుంది. కానీ ఏ రాత్రీ శాశ్వతంగా ఉండనట్టే ఏ సమస్య కూడా పరిష్కారం లేకుండా ఉండదు.

సమస్యలెన్ని వచ్చినా ఆంధ్రమహాసభ సర్వతోముఖాభివృద్ధికి ధర్మకర్తల మండలి, కార్యవర్గంతో పాటు సభ్యుల సహాయ సహకారాలతో మున్ముందుకే వెళ్తామనీ మీకు మరొక్కసారి మనవి చేసుకుంటున్నాను.

తెలుగువారి ఔన్నత్యాన్ని కాపాడడంతో పాటు మానవ సంబంధాలను పెంచేందుకు, ఆత్మీయ అనుబంధాల విస్తరణకు నిరంతరం పాటుపడుతూ, మహాసభ గౌరవానికి భంగం కలిగించే పనులెవ్వరూ చేయకూడదనీ, అలాంటి అవకాశం ఎవరికీ ఇవ్వకూడదనీ, మహాసభ కీర్తిని పెంచే బాధ్యత మనందరిపైన ఉందనీ మనవి చేస్తున్నాను. అనివార్య కారణాల వల్ల 15 ఆగస్ట్ నాడు విద్యార్థులకు వితరణ చేయాల్సిన స్కాలర్‌షిప్పును వాయిదా వేయడమైనది. త్వరలోనే ఆ కార్యక్రమాన్ని చేపడతాం.

అందరికీ శుభమస్తు...!

ధన్యవాదములతో...

**యాపురం వెంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి.

**సంకు సుధాకర్**
అధ్యక్షులు

## ఒంటరిని నేనైనా ఓడిన వాన్ని కాను..


– నడిమెట్ల యెల్లప్ప
ఆనందభారతి
సెల్ నం: 098927 74021


సాహితీ దర్పణం

ఎడారిలో కాదు
ఎర్రటి ఎండలో కాదు
కుళ్లు వ్యవస్థలో కాదు
ముల్ల కంపలో కాదు
నడి రోడ్డుపై కాదు
సుడి గుండంలో కాదు
కాలిబాటన కాదు
కారు చీకట్లో కాదు
జడి వానల్లో కాదు
నడి సంద్రంలో కాదు
కలిమి లేముల్లో కాదు
బలము లేక కాదు
ధనము లేక కాదు
ఎవరికో రుణపడీ కాదు
గతిలేక కాదు
బతుకు మోయలేక కాదు
ఆపదలో ఆదుకుని
అందర్నీ 'మేము' 'మనము'
అనుకున్న వారే నన్ను
అదను చూసి, పదను చూసి
అవకాశ వాదంతో
'నువ్వు' అని ఉచ్ఛరించినప్పుడు
ఊపిరాడక, ఓపిక నశించి
సతమత మవుతున్న సమయాన
ఒంటర్నీ నేను
అయినా ఓడిన వాన్ని
మాత్రం కాను...!



### నచ్చింది

జులై సంచికలో ప్రచురించిన సౌందర్యాధినేత– చేనేత ప్రత్యేక వ్యాసం ఎంతో సమాచారయుక్తంగా ఉంది. ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన చేనేత వంశీయుల గాథలు తన్మయత్వానికి గురిచేసాయి. ప్రస్తుతం చేనేత వర్గీయులు ఎదుర్కొంటున్న కష్టాలను కూడా చాలా చక్కగా విశదీకరించారు. ఇలాంటి సమకాలీన సమస్యల్ని ఎత్తిచూపే వ్యాసాల్ని అప్పుడప్పుడైన ప్రచురిస్తే దర్పణం చరిత్రలో నిలిచిపోతుంది. వ్యాసకర్త సంగెవేని రవీంద్రకు అభినందనలు.

– బండి విశ్వనాథ్, వర్లీ

### పరిపూర్ణ పత్రికలా ఉంది


దర్పణం తెలుగు నేల నుండి వెలువడుతున్న పరిపూర్ణ పత్రికలా ఉంటోంది. పద్యాలు, వ్యాసాలు, జోక్సు లాంటివాటిని ప్రచురిస్తూ అన్ని వర్గాల పాఠకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నందుకు మీకు అభినందనలు. జులై సంచికలో యాపురం వెంకటేశ్వర్‌గారి బిగిస్తే పిడికిలి, మర్రి జనార్దన్‌గారి జయమ్ము నిశ్చయమ్ము, జి.గంగాధర్‌గారి పట్టిన పట్టు విడవొద్దు ఆర్టికల్స్ ఆలోచన రేకెత్తించే విధంగా ఉన్నాయి. నా మాటలో అధ్యక్షులు సంకు సుధాకర్‌గారి సంకల్పం అభినందనీయం. సంపాదక వర్గానికి, కార్యవర్గానికి అభినందనలు.

– దాస చంద్రకాంత్, మలాడ్

### కార్యక్రమం బాగుంది.

ఆంధ్రమహాసభలో నిర్వహించిన జానపద పాటల కార్యక్రమం చాలా బాగుంది. పాటలు, నృత్యాలు మమ్మల్ని అలరించాయి. ఇలాంటి కార్యక్రమాలు మీరు మరెన్నో నిర్వహించాలనీ కోరుకుంటు న్నాం. దర్పణాన్ని నెల నెలా క్రమం తప్పకుండా తీసుకురావాలని మనవి చేస్తున్నాం.

– నక్క మనోహర్, ఖార్‌ఘర్





www.bamsg.org
mahasabha@gmail.com
Tel.: 022-4144377-88, Tel. Fax: 022-24119832

## యాపు 'రాంశం'



# చవితి ముచ్చట్లు



**యాపురం వెంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి.

**చూ**స్తూండగానే వినాయక చవితి మళ్ళీ వచ్చింది. గణపతి బొప్పా మోరియా అనే నినాదాలతో ముంబయి నగరం మళ్ళీ అట్టుడికి పోతుంది. ప్రతి వాడకు, ప్రతి గల్లీలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టిస్తారు. నిమజ్జనం వరకు ముంబయిలో ప్రతిరోజూ ఒక వేడుకే. మహానగరంలోని ప్రజలు కుల, మత, ప్రాంతాల వైరుధ్యాలకు అతీతంగా ఈ పండగను ఘనంగా జరుపుకుంటారు. ముంబయిలో జరిగే వినాయక ఉత్సవాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయి.

ఒకవైపు అధిక ధరలతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నా, మరొక వైపు ఉగ్రవాదుల బెడద తొంగి చూస్తున్నా.. ఇవేవీ వినాయక ఉత్సవాలపై ప్రభావం చూపించవు. స్థానిక మరాఠీయులకు వినాయక చవితి చాలా పెద్ద పండగ. కుటుంబ సభ్యుల్ని, బంధువర్గాన్ని కలిపే అపూర్వమైన పండగ ఇది. భక్తి ప్రవృత్తుల మాట అటుంచి మనిషికి మనిషికీ మధ్య అనురాగబంధాన్ని పెనవేసే పండగ ఇది.

వినాయక చవితి వేడుకల పునాదుల్లోనే ఐకమత్యం దాగుంది. బ్రిటిష్ హయాంలో స్వాతంత్ర్య పోరాటం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో భారతీయులు ఒకే చోట గుంపుగా చేరకుండా ప్రభత్వం ఆంక్షలు విధించింది. అప్పట్లో ఇప్పట్లాగా సమాచార సౌకర్యాలు లేకపోవడం వల్ల ఈ ఆంక్షల వల్ల స్వాతంత్ర్యాభిలాషులు ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఇది గమనించిన లోక్‌మాన్య బాల గంగాధర్ తిలక్ వినాయక వేడుకల్ని తెరపైకి తెచ్చారు. పెద్ద ఎత్తున వినాయక విగ్రహాల్ని ప్రతిష్ఠించి భారతీయులంతా ఒక చోట కలుసుకునే అవకాశం ఏర్పాటు చేశాడు.

ఆధ్యాత్మిక వేడుకలు కాబట్టి బ్రిటిష్ ప్రభుత్వం ఈ వేడుకలపై ఆంక్షలు విధించలేకపోయింది. వీటిని నిషేధిస్తే భారీ ఎత్తున ప్రజల్లో ఆక్రోశం పెల్లుబుకే ప్రమాదం ఉంది. అందుకే ప్రభుత్వం అడ్డుకోలేకపోయింది. ఇదే అదనుగా ఈ వేడుకల్ని స్వాతంత్ర్య సమరయోధులు సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకునేందుకు, స్వతంత్ర్య భావనను విస్తరింప చేసేందుకు అవకాశంగా మలుచుకున్నారు.

ఈ విధంగా స్వాతంత్ర్య సిద్ధికి ఈ వేడుకలు ఉపయోగపడ్డాయి.

ఇప్పుడు కూడా దేశానికి ఈ వేడుకలు ఎంతో అవసరం. దేశంలో అక్కడక్కడా విద్రోహ చర్యలు, ఉగ్రవాదుల ఆగడాలు చెలరేగి దేశ భద్రతకు, ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నాయి. ఒక భారతీయుడిగా మనమంతా ఇలాంటి కుట్రలు, కుతంత్రాల్ని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దాంతో పాటు వీలైనంత మట్టుకు శబ్దకాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్భాటానికంటే ఎక్కువ భక్తిభావాన్ని పెంచేందుకు ప్రయత్నించాలి. దాంతోపాటు శాంతి భద్రతల్ని కాపాడేందుకు పోలీసుకలు సహకరించాలి. విఘ్నహరుని కార్యక్రమాల్లో విఘ్నాలు కలిగించే దుష్టుల గురించి అప్రమత్తంగా ఉండాలి. పండగలు మనకు మానసిక ఆనందాన్ని కలిగించాలి కానీ మనోవేదనకు కేంద్రాలుగా కాకూడదు.

ఈ పండగ మీ అందరి జీవితాల్లో సంతోషానందాల్ని నింపాలనీ, మీరంతా పిల్లాపాపలతో సమృద్ధిగా విలసిల్లాలనీ మనసారా కోరుకుంటున్నాం. రాబోయే సంవత్సరంలో మీ సంకల్పానికి ఎలాంటి విఘ్నాలు ఎదురుకాకుండా ఆ విఘ్నేశ్వరుడు ఆశీర్వదించుగాక...!

శుభాకాంక్షలతో...



# PG

**INVESTMENT SHOP**

*Professional Insurance & Investment Consultant*

*Gangadhar Pillamarapu*

Mo. 9004039150, 9322218929

E-mail : pginvestus@yahoo.com

# I Can Help You!

## ☑ Select your Long time pending issues

- ☐ Your Insurance policy Lapsed/ Surrender/ Maturity/ Loan/ any Correction
- ☐ Any Mediclaim issues Cashless/ Reimbursement/ Portability
- ☐ Insurance for Two & Four Wheeler
- ☐ Looking for New Passport or Renewal for Assistance
- ☐ Income Tax Return Employee/ Business
- ☐ New Pan Card or Correction in Pan details etc.,
- ☐ Mutual Fund Redumption/ New Investment
- ☐ Change of Name to Gazette
- ☐ Make a Senior Citizen Card
- ☐ Any Others for your requirement :

- ❖ Just Pay Rs.6405/- Health Insurance Cover Rs.7 Lacs 2A + 2C
- ❖ Compulsary deductable Rs.3 Lacs, for age upto 60 yrs.
- ❖ LIC's New Plan JEEVAN ANAND, Jindagi Ke Saath Bhi.. Jindagi Ke Baad Bhi..
- ❖ Just Pay Rs.1292/- Rs.10 Lacs PA cover & more

# జరిగిన కార్యక్రమాల 'దర్పణం'



తేది
26.07.2014
శనివారం

## 'జానపద జల్సాలు'



జులై 26, 2014 నాడు సాయంత్రం ఏడు గంటలకు ఆంధ్రమహాసభాప్రాంగణంలో నిర్వహించిన జానపద జల్సాలు కార్యక్రమం సభికుల్ని విశేషంగా ఆకట్టుకుంది. మన దేశంలోని పలు నగరాలతో పాటు ప్రపంచ దేశాలెన్నింటిలోనే నృత్యప్రదర్శనలు ఇచ్చి ప్రపంచ ప్రజల అభిమానాన్ని చూరగొని, 18 సార్లు ఉత్తమ నృత్యదర్శకుడిగా జాతీయ స్థాయిలో అవార్డులు అందుకొని, ఎన్నో పోటీల్లో బంగారు పతకాలు సాధించిన నాట్యప్రవీణ శ్రీకాంత్ రఘుపాత్రుని బృందం వారు నిర్వహించిన ఈ కార్యక్రమం ముంబైకర్ల మనోఫలకం పై ఎంతోకాలం స్థిరంగా ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

ముందుగా ప్రధాన కార్యదర్శి సభకు స్వాగతం పలికారు. ఆ తర్వాత సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య కార్యక్రమ నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవన్‌లాల్ లవాడియా విచ్చేశారు.

జ్యోతిప్రజ్వలన కార్యక్రమంలో ముఖ్యఅతిథితోపాటు మహాసభ అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వేంకటేశ్వర్, ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్, గట్టు నర్సయ్య, సంయుక్త కార్యదర్శి రాధామోహన్, ధర్మకర్తల మండలి కార్యదర్శి మంతెన రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముందుగా ఏకదంతాయ, వక్రతుండాయా, గౌరీతనయాయ ధీమహీ అనే భక్తి గీతంతో కార్యక్రమాన్ని ఆరంభించారు. పాటకు అనుగుణంగా కళాకారులు చేసిన నృత్యాలు సభాసదుల్ని బాగా ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత కైకలూరి చిన్నదాన్ని... కవ్వించే వన్నెదాన్ని అనే అచ్చమైన జానపద పాటకు కళాకారులు ప్రదర్శించిన ఆహార్య, నృత్యభంగిమలు సభికుల చేత హర్షధ్వానాలు కొట్టించాయి.

కదిలింది సాయి పల్లకి.. కరుణామయుడి పూలపల్లకీ అనే సాయిభక్తితో కూడిన నృత్యరూపకం జనాల్ని భక్తిపారవశ్యంలో ముంచెత్తింది.. శిరిడీని కళ్ళ ముందు నిలబెట్టింది. సాయిబాబా పాత్రదారి తన పాత్రకు పూర్తిగా న్యాయం చేశారు.



మరో జానపద పాట సంధ్యారా ణి.. సంధ్యారాణి అనే పాట ఉర్రూతలూ గించింది. కళాకారులు ఎంతో ఉత్సాహంతో వేసిన లయబద్ధమైన చిందులు సభికుల చేత వన్స్‌మోర్‌లు కొట్టించాయి. ఈ కార్యక్రమానికి సంయుక్త కార్యదర్శి రాధామోహన్ వ్యాఖ్యాత గా వ్యవహరించారు.






అటు శాస్త్రీయ నృత్యాలు, ఇటు ఆధునిక నృత్యాలు, మరోవైపు జానపద నృత్య భంగిమలతో కూడిన అపూర్వ సంగమంగా ఆనాటి కార్యక్రమం నిలిచిపోయింది. అందులో భాగంగానే వేణుగాన సమ్మోహనం... వేలి మీద గోవర్ధనం అనేపాట, శక్తి స్వరూపిణి అనే కీర్తన, చీరకట్టి, కమ్మలు పెట్టి, కాటుకపెట్టి రాములమ్మా, మరదలు పిల్లా నీతో మాటున్నదే, నిలబడి పిల్లా నాకు చోటియ్యవే..., లంబాడీ నృత్యం, లాంటి ఎన్నో పాటలు, నృత్యాలు చివరి అంకం వరకు ప్రేక్షకుల్ని కట్టివేశాయి.

తర్వాత జరిగిన సభా కార్యక్రమంలో అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ముఖ్యఅతిథి జీవన్‌లాల్ లవాడియా, ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య, సంయుక్త కార్యదర్శి రాధామోహన్, ధర్మకర్తల మండలి కార్యదర్శి మంతెన రమేశ్, మహిళాశాఖ కార్యదర్శి శ్రీమతి యత్తం లత తదితరులు వేదికనలంకరించారు.

అతిథులను, కళాకారులను మహాసభ తరఫున ఘనంగా సన్మానించారు. పల్లెల్లోనే భాష బతికుందనీ, ఇలాంటి జానపద కార్యక్రమాలు నగరంలో ఉండేవారికి పల్లె జ్ఞాపకాల్ని తాజాగా మారుస్తాయనీ, జానపద కార్యక్రమాలకు మహాసభ పెద్ద పీట వేస్తుందనీ అధ్యక్షులు సంకు సుధాకర్, ట్రస్టీ కార్యదర్శి మంతెన రమేశ్ తదితరులు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.



ముఖ్యఅతిథి జీవన్‌లాల్ లవాడియా మాట్లాడుతూ, ముంబయికి బదిలీ మీద వచ్చిన తనకు ముంబైలో తెలుగువారు కనిపించక వెలితిగా అనిపించిందనీ, కానీ ఆంధ్రమహాసభ





లాంటి సంస్థతో పరిచయం కావడం, ఇలాంటి కార్యక్రమానికి అతిథిగా రావడంవల్ల ఆ వెలితి తొలిగిపోయిందనీ, ఇలాంటి కార్యక్రమాలకు తనవంతుగా తగిన సహాయం చేయడానికి తానె ప్పుడూ సిద్ధంగా ఉంటాననీ హామీ ఇచ్చారు. అయితే తాను శాస్త్రీయనృత్యాలు చూశాననీ, మరోవైపు జానపద నృత్యాలు కూడా చూశాననీ, కానీ శాస్త్రీయతను, జానపదాన్ని మేళవించిన కార్యక్రమాన్ని చూడడం ఇదే మొదటిసారనీ కొనియాడారు.

ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు పోతు రాజారాం, కోశాధికారి రాపెల్లి పరమేశ్వర్, సంయుక్త కార్యదర్శి వేముల మనోహర్, పిఆర్‌ఓ ఎ.వి.నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బడుగు విశ్వనాథ్, కస్తూరి హరిప్రసాద్, రాంపెల్లి జ్ఞానేశ్వర్‌తో పాటు మాజీ కార్యవర్గ సభ్యులెందరో పాల్గొన్నారు.

చివరగా సంయుక్త కార్యదర్శి రాధామోహన్ వందన సమర్పణ చేశారు. ●




# లక్ష్మీ జ్యేలర్స్

# LAXMI JEWELLERS

2430 1744
9870377535

**మా వద్ద తెలుగు వారి అన్ని రకముల వెండి, బంగారు నగలు విశ్వాస పూర్వకముగా 916 హోల్ మార్క్ తయారు చేసి ఇవ్వబడును, తయారు నగలు దొరుకును. 90 సంవత్సరాల నుండి ప్రసిద్ధి పొందిన నమ్మకమైన ఇల్లందుల వారి దుకాణం**





Advt.

Dealers in : 916 Hall Mark Gold, Silver & Fancy Ornaments

**ప్రో. ఇల్లందుల సుదర్శన్**


షాప్ నం. 4, పటేల్ మెన్షన్, ఖేడ్‌గల్లి, సయాని రోడ్, ముంబయి - 400 025

Shop No. 4, Patel Mansion, Khedgally, Sayani Road, Mumbai - 400 025


శ్రీ తాటికొండ మోతీరామ్ సహకారముతో

# జరిగిన కార్యక్రమాల 'దర్పణం'




ఆంధ్రమహాసభలో క్రమం తప్పకుండా ప్రతి పున్నమి నాడు నిర్వహిస్తున్న ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమం మెల్లిమెల్లిగా ముంబయిలోని సాహత్యాభిమానుల్ని ఆకట్టుకుంటోంది. ఆగస్ట్ 09 నాడు నిర్వహించిన ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమంలో కవులు తమ కవితా పఠనంతో పాటు సాహిత్యం, అందులో వస్తున్న మార్పులు, ఆధునిక కవిత్వ పోకడల గురించి ఆసక్తికరంగా చర్చలు జరిపారు.

ముందుగా మహాసభ సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నీల ముచ్చట్ల నిర్వహణ లక్ష్యాన్ని వివరించారు. ప్రతినెలా నిర్వహించే ఈ కార్యక్రమానికి అందరినీ ఆహ్వానిస్తున్నామనీ, ఒకవేళ సరైన సమయంలో ఆహ్వానం అందకపోయినా నిరభ్యంతరంగా ఇందులో అందరూ పాల్గొన వచ్చని ఆయన అన్నారు.

మహాసభ ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ, కవులకు, సాహిత్యాభిమానులకు మహాసభలో పెద్దపీట వేస్తామనీ, భాషావికాసానికి తమవంతు ప్రయత్నాలు కొనసాగిస్తామనీ హామీ ఇచ్చారు. అధ్యక్షులు సంకు సుధాకర్ మాట్లాడుతూ, ఆంధ్రమహాసభ స్థాపించేందుకు తెలుగు భాష, సాహితీ, సంస్కృతుల పరిరక్షణే ప్రధాన కారణమనీ, అదే బాటలో మేం కూడా నడుస్తామనీ హామీ ఇచ్చారు.



తర్వాత కార్యక్రమానికి అధ్యక్షత వహించేందుకు ప్రఖ్యాత రచయిత్రి తురగా జయశ్యామల పేరును నడిమెట్ల యెల్లప్ప ప్రస్తావించారు. ఏకగ్రీవంగా సభ ఆమోదం తెలిపింది.

తురగా జయశ్యామల తన తొలిపలుకులు మాట్లాడుతూ, 'ముంబయిలో ఎందరో కవులు, రచయితలు ఉన్నారనీ, అలాగే సాహిత్యపోషకులు కూడా ఉన్నారనీ ఎంతో ఎంతో సంతోషించాల్సిన విషయం అని..' అన్నారు. 'రాసే వాళ్ళంతా కవులు కాలేరనీ, సాహిత్యం అంటే కేవలం కవిత్వం ఒక్కటే కాదనీ, ఎన్నో ప్రక్రియలు ఉన్నాయనీ, వాటన్నింటి సమగ్ర రూపమే సాహిత్యమని...' అన్నారు. గతంలో మహాసభకు యండమూరి, మల్లాది సుబ్బమ్మ లాంటివారెందరో వచ్చారనీ, ఇప్పుడు ఆ పరంపర తగ్గిపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పుస్తకాన్ని పాఠకులు వేర్వేరు దృష్టికోణంతో చదువుతారు. అలాంటప్పుడు కొందరు కలిసి తమ తమ దృష్టికోణాన్ని ఇతరులతో పంచుకున్నప్పుడు రచయిత చెప్పాలనుకున్నది సులువుగా పాఠకులకు చేరిపోతుంది. ఈ మధ్య సీరియల్స్ వల్ల పుస్తకాలకు ఆదరణ తగ్గిపోయిందని, సీరియల్ల వల్ల వినోదం కలుగుతుందేమో కానీ, పుస్తక పఠనం వల్ల వ్యక్తిత్వం పెరుగుతుందని .. జయశ్యామల అన్నారు. సాహిత్యమనేది సమాజంలో పేరుకుపోతున్న అక్రమాలకు, అవినీతికి గొడ్డలిపెట్టులా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

ఆంధ్రమహాసభ మాజీ అధ్యక్షులు డా॥ హరికిషన్ మాట్లాడుతూ, ఆంధ్రమహాసభ వల్ల ఎందరో సాహితీవేత్తల సాంగత్యం లభించింది. కానీ నేను సాహితీవేత్తను కాదు. గతంలో ఆంధ్రమహాసభలో ప్రతిరోజు సాహితీగోష్ఠులు, ముచ్చట్లు జరిగేవి. కేవలం సాహిత్యం గురించి మాట్లాడేందుకు ఇక్కడకు జనం వచ్చేవారు. అంతేగాక, తెలుగు సాంప్రదాయం ప్రకారం

పంచెలు కట్టుకొని పద్యాలు చదివేవారు. అత్యున్నత స్థాయిలో ఉన్న తెలుగు సాహితీవేత్తలను రప్పించేవాళ్ళం. ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రమహాసభకు ఎంతో గొప్ప పేరు ఉంది. ఇలాంటి సంస్థ ప్రపంచంలో తెలుగువారికి ఎక్కడా లేదు. తానా, ఆటా వాళ్ళు గొప్పగా కార్యక్రమాలు నిర్వహిస్తారేమో కానీ వారికి ఇలాంటి స్థలం మాత్రం లేదు.

కానీ దురదృష్టవశాత్తూ, నేడు ఆంధ్రమహాసభలో సాహితీకార్యక్రమాలు కరువవుతున్నాయి. కనీసం కార్యవర్గ సభ్యులు కూడా సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. కార్యవర్గ సభ్యులు తప్పనిసరిగా సాహితీకార్యక్రమాల్లో పాల్గొనేతీరుగదా చర్యలు చేపట్టాలి. గతంలో కార్యవర్గంలో ఎంతో ఉన్నతమైన వ్యక్తులు ఉండేవారు. ప్రతిరోజూ మహాసభకు వచ్చేవారు. ప్రస్తుతం ఆ సంస్కృతి కొరవడుతోంది.

ఇహపోతే కవిత్వం పేరుతో నానారకాల పైత్యం పెరిగిపోతుంది. కవిత్వం సామెతల్లాగా మారిపోతోంది. కవిత్వాన్ని కించపరిచేలా రాసి సాహిత్యానికి చెడ్డపేరు తీసుకురావడం మంచిది కాదు.. అని హరికిషన్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

యెల్ది సుదర్శన్ పద్మశాలి మాట్లాడుతూ..

'కవిత్వాన్ని గురువు వద్ద నేర్చుకోవాలని, మంచి గురువు లభిస్తే మంచి కవి అవుతారనీ అన్నారు.

అధ్యక్షస్థానంలో ఉన్న తురగా జయశ్యామల కల్పించుకుంటూ, కవిత్వం శిక్షణ వల్లే వచ్చేది కాదనీ, వాక్యనిర్మాణంలో కొన్ని మెలుకువలు నేర్చుకోవచ్చేమో కానీ ప్రధానంగా కవిత్వం భావోద్వేగాలకు సంబంధించిందనీ, భావోద్వేగాలు తీవ్రంగా ఉన్నప్పుడు సరైన భాషాసంపదతో వాటిని వ్యక్తీకరించడమే గొప్ప కవిత్వానికి గుర్తింపని అన్నారు.

గుర్రపు కిషన్ మాట్లాడుతూ...

వాడుక భాష వికాసం చెందాలనీ, నేడు సంస్కృత భాష క్షీణించడానికి కారణం సంస్కృతాన్ని కొందరు తమ గుత్తాధిపత్యం



కిందే దాచుకున్నారనీ, అందుకే అది సామాన్యజనం వద్దకు చేరలేకపోయిందనీ, దాంతో అది క్షీణదశకు చేరుకుందని, భాష అనేది ఎప్పుడైనా సామాన్యుల్ని అలరించేలా ఉండాలనీ, కవిత్వం కూడా సామాన్యప్రజలకు అర్థం అయినప్పుడే అది శాశ్వతమవుతుందని అన్నారు.

కావలి రాములు మాట్లాడుతూ...

ఇంగ్లీష్ భాష అక్టోపస్‌లాగా విస్తరిస్తోందనీ, దీంతో స్థానిక భాషలు లుప్తమై పోతున్నాయనీ, తెలుగు భాషను కాపాడుకోవాలంటే ప్రపంచీకరణ నేపథ్యంలో ఇంగ్లీష్ తప్పనిసరి అయినప్పటికీ మాతృభాష తెలుగును ప్రతి ఒక్కరు నేర్చుకోవాలనీ అన్నారు.

సంగెవేని రవీంద్ర మాట్లాడుతూ...

మంచి కవిగా ఎదగాలంటే ముందు మంచి పాఠకుడిగా మారాలి. కవిత్వం బలవంతంగా రాస్తే వచ్చేది కాదు. భాషా ఆడంబరాన్ని మాత్రమే కవిత్వంగా అనుకునేందుకు వీల్లేదు. అలతి అలతి మాటలతో అల్లిన లోతైన కవిత్వమే దీర్ఘకాలం నిలుస్తుంది. సామెతల్ని, ఆది, అంత్యప్రాసలతో కూడిన సూక్తుల్ని కవిత్వంగా కొందరు అచ్చేసుకొని కవిత్వాన్ని అవహేళన చేస్తున్నారనే అపవాదులో అంతో ఇంతో నిజం ఉంది. ఎన్ని పుస్తకాలు అచ్చేసుకున్నాం అనేది ముఖ్యం కాదు. తిలక్, అలిశెట్టి ప్రభాకర్, ఆధునిక కవి కొప్పర్తి లాంటి వాళ్ళు ఎక్కువ సంఖ్యలో పుస్తకాలు వేసుకోకున్నప్పటికీ వాళ్ళు గొప్ప కవులుగా పేరుపొందారు. గతంలో సిద్ధారెడ్డి హయాంలో ప్రతి సంవత్సరం ముంబయి రచయితల పుస్తకాలు ఆవిష్కరించాలనీ కార్యవర్గంలో తీర్మానించారనీ, అయితే ప్రస్తుతం అది నిలిచిపోయిందని, మళ్ళీ ఆ కార్యక్రమం ఆరంభిస్తే ముంబయి తెలుగు రచయితలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని... అన్నారు.

దీనికి ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ స్పందిస్తూ, 'పాత తీర్మానాన్ని పరిశీలించి సాహితీవేత్తలకు ఉపయోగపడేలా నిర్ణయం తీసుకునేందుకు ప్రయత్నిస్తామనీ అన్నారు.

తర్వాత జరిగిన కవి సమ్మేళనంలో డా॥ హరికిషన్ తన గంభీరమైన గొంతుతో పద్యాలను చదివి వినిపించి సభికుల్ని అలరించారు. యుకే మేఘ చీకటి ఆకాశం అనే చక్కటి కవితను వినిపించారు. కావలి రాములు బాట అనే తన కవితలో కాలిబాట ప్రాశస్త్యాన్ని సమగ్రంగా కవిత్వీకరించారు.

యెల్ది సుదర్శన్ పద్మశాలి కళ్ళు తెరవండి అనే కవితను చదివారు. గుర్రం బాలరాజు చిన్నపిల్లల్ని అలరించే బొమ్మకావాలి అనే కవితను వినిపించారు.





గుర్రపు కిషన్ ఇటీవలే తెలంగాణలో నిర్వహించిన సమగ్ర సర్వే వల్ల సామాన్యజనం పడే బాధల్ని తన కవితలో వినిపించారు. ఇంటర్నెట్, అండ్రాయిడ్ ఫోన్‌ల వల్ల నలిగిపోతున్న మానవ సంబంధాల్ని సంగెవేని రవీంద్ర తన 'కాల్'తోంది అనే కవితలో పొందుపరిచారు.

తన ఊరు గురించి, తన గత స్మృతుల గురించి నడిమెట్ల యెల్లప్ప అచ్చమైన తెలంగాణ మాండలీకంలో 'నా ఊరు' అనే కవితలో వెల్లడించారు.

తురగా జయశ్యామల శబ్ద కాలుష్యం పై ఒక మనిషికి, దేవుడికి జరిగిన సంవాదాన్ని కథరూపకంగా చదివి వినిపించారు.

ఎంతో ఆసక్తికరంగా, ఆలోచనత్మాకంగా జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, నడిమెట్ల యెల్లప్ప, తురగా జయశ్యామల, డా॥ హరికిషన్, యుకే మేఘ, కావలి రాములు, సంగెవేని రవీంద్ర, యెల్డి సుదర్శన్ పద్మశాలి, గుర్రం బాలరాజు, గుర్రపు కిషన్‌లతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ ఏక్‌నాథ్ సంగం, కార్యదర్శి మంతెన రమేశ్, సంయుక్త కార్యదర్శి రాధామోహన్, కార్యవర్గ సభ్యులు బడుగు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చివరగా సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప వందన సమర్పణ గావించారు. ●







---







అపర కుభేరుడైనా అణువంత స్వేచ్ఛలేకుంటే అష్టదరిద్రుడికంటే హీనం అని మన వేదాల్లోనే చెప్పబడింది. దేశం ఎంత గొప్పదైనా స్వేచ్ఛాయుతా వాతావరణంలో ఊపిరి పీల్చుకోకుంటే ఆ దేశానికి సరైన గుర్తింపు ఉండదు. అందుకే రెండు శతాబ్దాల బానిసత్వం నుండి విముక్తి కోసం ఎందరో మహనీయులు, త్యాగధనులు తమ ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా పోరాడారు. ఇల్లు వాకిలి, కుటుంబాన్ని వదిలి దేశం కోసం శ్రమించారు.

వారందరి పోరాటఫలితంగా మనకు 1947 ఆగస్ట్ 15 నాడు స్వాతంత్ర్యం లభించింది. ఆ స్వాతంత్ర అనుభూతిని ప్రతి సంవత్సరం నెమరువేసుకోవడానికి, ఆ త్యాగధనులను స్మరించుకోవడానికి, దేశభవిష్యత్తు ప్రణాళికలు రూపొందించేందుకు మనం ప్రతి సంవత్సరం వేడుకలు జరుపుకుంటాం.

ఆంధ్రమహాసభలో కూడా 15 ఆగస్ట్ నాడు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు కార్యవర్గ సభ్యులు, ధర్మకర్తలు, మహిళాశాఖ సభ్యులంతా మహాసభ ప్రాంగణానికి చేరుకున్నారు. సరిగ్గా 10 గంటలకు అధ్యక్షులు సంకు సుధాకర్

పతాకావిష్కరణ గావించారు. తదనంతరం జాతీయగీతాలాపన చేశారు.

ముందుగా ప్రకటించిన ప్రకారం వేడుకల్లో భాగంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించలేకపోయారు. ఎందుకంటే ఒకవైపు భారీ వర్షాలు, మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే కోసం భారీ సంఖ్యలో కుటుంబాలు తరలి వెళ్ళడం వల్ల ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు.




స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షుడు అనుమల్ల రమేశ్, సాహిత్య, జింఖానా ఉపాధ్యక్షుడు నడిమెట్ల యెల్లప్ప, కోశాధికారి రాపెల్లి పరమేశ్వర్, కార్యవర్గ సభ్యులు బడుగు విశ్వనాథ్, సిరిమల్లె శ్రీనివాస్, తాటికొండ మోతీరాం, మహిళాశాఖ కార్యదర్శి యత్తం లత, సభ్యులు సంగెవేని విజయ, దమయంతి దేవి, పిల్లమారపు పద్మ, శ్యామల రాంమోహన్ లతో పాటు మహాసభ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అతిథులకు ఆత్మీయ అల్పాహారాన్ని అందించారు.

## జరిగిన కార్యక్రమాల 'దర్పణం'




తమ కుటుంబం, తమ పిల్లలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలనీ, ఆయురారోగ్యాలతో విలసిల్లాలనీ, సృష్టికి మూలం అయిన మహిళలంతా వ్రతాలు, పూజలు నిర్వహిస్తుంటారు. అలాంటి త్యాగమూర్తులైన మహిళల వ్రత మహత్యం వల్లే కుటుంబాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి.

అదే కోవలో ఆంధ్రమహాసభ మహిళాశాఖ అధ్వర్యంలో ఆగస్ట్ 22 నాడు ఉదయం 10 గంటలకు 'వరలక్ష్మీ వ్రతాన్ని' నిర్వహించారు. శ్రావణ శుక్రవారం నాడు ఈ వ్రతం అత్యంత వైభవంగా జరిగింది.

ముందుగా మహిళాశాఖ కార్యదర్శి యత్తం లత వేడుకలకు స్వాగతం పలికారు. అధ్యక్షురాలు పద్మ రాజ్‌కుమార్ మహిళాశాఖ నిర్వహించిన, నిర్వహించనున్న కార్యక్రమాల్ని వివరించారు.

శ్రీమతి సరళారావుగారి బృందం ఆలపించిన ' సౌందర్యలహరి' ఆహుతులను, ఆహ్వానితులను ఎంతగానో అలరించింది. ఈ వేడుకల్లో మహిళలు భారీ సంఖ్యలో సాంప్రదాయ వస్త్రధారణతో విచ్చేసి పసుపు కుంకుమలు, తాంబూలాలు, మహాప్రసాదాన్ని స్వీకరించారు.



ఈ కార్యక్రమానికి మహాసభ అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్ తదితరులు సపత్నీ సమేతంగా విచ్చేసి కార్యక్రమ శోభను పెంచారు.

స్థానిక తెలుగు మహిళలు పూజా కార్యక్రమంలో ఎంతో ఆసక్తితో, భక్తితో పాల్గొన్న ఈ వేడుకలకు మహిళాశాఖ సభ్యులు సంగెవేని విజయ, పిల్లమారపు పద్మ, మచ్చ సుజాత, దమయంతీదేవి, తురగా జయశ్యామల, శ్యామల మోహన్‌రావు, బెహరా లలిత తదితరులు హాజరయ్యారు.



A.V. NAGESWARA RAO
PRO - Shriram Chits (M) Ltd.
anr28@rediffmail.com
Mob.: 9029434560 / 9833434572
మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!
శ్రీరామ్ చిట్స్
శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
418-419, బెజోలా కాంప్లెక్స్ సుమన్ నగర్ ఎదురుగా,
సియోన్-ట్రాంబే రోడ్, చెంబూర్ ఈస్ట్, ముంబయి-71.
ఫోన్ : +91 22 42680800-99
Shriram Chits
Empowering People Through Prosperity
• Chit Funds
• Deposits
• Life Insurance
• General Insurance
• Personal Loans
• S.M.E. Loans
• Loans Against property
• Gold Loan
• Loan For Gold Purchase
Shriram Chits (Maharashtra) Ltd.,
418-419, Bezzola Complex,Opp. Suman Nagar,
Sion-Trombay Road,Chembur (E), Mumbai - 400 071
Tel.: 42680800 - 99 Fax: 42680822
Advt.

## మీకు తెలుసు కదా..!

**మ**హాసభ అంటే కేవలం మనోరంజక కార్యక్రమాలు, కాలక్షేపాలే కావనీ, తెలుగు సాహితీ సంస్కృతులు పరిరక్షణ కేంద్రమనీ, తెలుగు ఐక్యతకు ప్రతీక అని **మీకు తెలుసు కదా..!** అంతేకాదండీ..! ఇంకా ఉన్నాయి..

### మీ భక్తి ప్రవృత్తుల కోసం..



**మ**హాసభ ప్రాంగణంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఉంది. నిత్యపూజలతో కళకళలాడే ఆ స్వామివారిని దర్శించుకుంటే ఏ ఆపదలు రావనీ, ఆపదమొక్కుల వాడి ఆశీస్సులు అందరికీ అందుతాయనీ **మీకు తెలుసు కదా..!** అయితే ఇంకేం..? రండి..! సకుటుంబ సపరివారంగా మహాసభలో కొలువై ఉన్న ఏడుకొండలవాడిని దర్శించుకుని పాపపరిహారం పొందడమే కాకుండా మోక్షమార్గాన్ని సులభతరం చేసుకొండి..!

### మీ ఆరోగ్యం కోసం..



**'ఆరోగ్యమే మహాభాగ్యం'** అన్నారు పెద్దలు..మరి ఆరోగ్యం బాగుండాలంటే దేహం చురుకుగా ఉండాలి. దేహం చురుకుగా ఉంగాలంటే ప్రతి అవయవం వేగంగా కదలాలి. అందుకే ఆంధ్రమహాసభలో స్కేటింగ్‌ను ప్రవేశపెడుతున్నాం. అయితే ఇందుకోసం కొంత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మహాసభ జీవిత సభ్యులకు ఈ ఫీజు ప్రతి వ్యక్తి రూ॥లు 350/–, జీవిత సభ్యులు కాని వారికి రూ॥ 850/– ప్రతి నెల చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి బుధ, శుక్రవారం నాడు సాయంత్రం 5 గం॥ నుండి 8 గం॥ వరకు స్కేటింగ్‌లో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇవన్నీ **మీకు తెలుసు కదా..!**

### మీ విజ్ఞానం కోసం..



**పు**స్తకం హస్త భూషణం అన్నారు కదండీ..! అంతేకాదు.. పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని కూడా అన్నారు. పుస్తకం మనిషి మస్తిష్కానికి ఎరువులాంటిది. అలాంటి విజ్ఞానజ్యోతుల్ని వెలిగించి పెంచే దాదాపు 8 వేల అమూల్యమైన గ్రంథాలెన్నో ఆంధ్రమహాసభలోని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయనీ **మీకు తెలుసు కదా..!**

### మీ సంస్కృతి కోసం..



**క**ళలు మన సంస్కృతికి తాళపు చెవులు. కళలు ఒక జాతికి ధృవీకరణ పత్రాలు. నాట్యం, గానం, సంగీతం, సాహిత్యం అన్నీ కూడా మనిషిలోని చీకటి తెరల్ని తొలగించి, వెలుగు కిరణాలకు స్వాగతం పలికే దీపదారులు. మహాసభలో వివిధ నాట్య రీతుల్ని నేర్పించే తరగతులు నిర్వహిస్తున్న విషయం **మీకు తెలుసు కదా..!**

**వీటితోపాటు ప్రతి నెలా విజ్ఞానపరం, వినోద, ధార్మిక కార్యక్రమాలు, ఆరోగ్యశిబిరాలు, కౌన్సిలింగ్ ప్రోగ్రాములు రెగ్యులర్‌గా జరుగుతాయి. దర్పణంలో కార్యక్రమాల వివరాలు తెలుసుకొండి.. రండి..! ఆంధ్రమహాసభ మనది.. మనందరిది..! కార్యక్రమాల్ని విజయవంతం చేద్దాం..! మన స్వాభిమానాన్ని పెంచుకొందాం..!! ఇది**

**మీకు తెలుసు కదా...!!**

## సభ్యులకు సవినయ విన్నపం

ఆంధ్రమహాసభ మహారాష్ట్ర తెలుగువారందరికీ ఆరాధనాకేంద్రంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే.. అంతేగాక, తెలుగు సంస్థలన్నింటికీ మాతృసంస్థగా పేరుపొందింది కూడా.. అందుకే మహాసభలో జరిగే కార్యక్రమాల గురించి కానీ, కార్యకలాపాల గురించి కానీ సభ్యులైనవారు, సభ్యులుకానీ వారు కూడా ఎంతో ఆసక్తిగా చర్చించుకుంటారు. మహాసభ తెలుగువారి మానసపుత్రిక కావున ప్రతివారికి ఈ మహాసభ పట్ల ఎంతో గౌరవాభిమానాలు ఉన్నాయి.

అయితే మహాసభ గురించి ఎవరు, ఎక్కడ మాట్లాడినా, చర్చించినా మహాసభ గౌరవప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడాల్సిన కర్తవ్యం అందరిపైన ఉంది.

**మా మనవి ఏమనగా...**

మహాసభ గురించి ఎవరైన సలహాలు, సూచనలు ఇవ్వాలనుకున్నా, మహాసభ గురించి అభిప్రాయాలు వెల్లడించాలనుకున్నా దయచేసి ప్రధాన కార్యదర్శిపేరు మీద నేరుగా మహాసభ కార్యాలయానికే రాతపూర్వకంగా ఇవ్వాలనీ, వీధుల్లో, చౌరస్తాల్లో మహాసభ గురించి అనవసరమైన అధిక ప్రసంగం చేయడం భావ్యం కాదని విన్నవించుకుంటున్నాం.

అంతేగాకండా, సోషల్‌మీడియాల్లో అంటే వాట్సప్‌లో కానీ, మెయిల్స్‌లో కానీ, ఫేస్‌బుక్‌లాంటివాటిలో కానీ మహాసభ గురించి విమర్శనాత్మకమైన చర్చలు చేయొద్దనీ, దీనివల్ల మనందరికి ప్రియమైన మహాసభను కించపరిచినట్లవుతుందని తెలియచేస్తున్నాం. మీరు రాతపూర్వకంగా ఇచ్చిన వాటిపై మేం కమిటీ మీటింగ్‌లో చర్చించి అవసరమనిపిస్తే మేం తీసుకోబోయే చర్యల గురించి రాతపూర్వకంగానే తెలియచేస్తాం. ఇది అందరికీ గౌరవంగా ఉంటుందని మరొక్కసారి మనవి చేస్తున్నాం.

మహాసభలో ఎన్నో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అందుకోసం అధికారికంగా మేం ప్రయత్నిస్తాం. మీ సలహాలు, అభిప్రాయాలు మాకు ఎంతో అమూల్యం. వాటిని బహిరంగంగా చర్చించి సొంతకీర్తికోసమో, చవక ప్రచారం కోసమో వినియోగించకుండా నేరుగా మహాసభనే సంప్రదించాలనీ కోరుతూ..

మా మనవిని మన్నించి సభ ప్రతిష్టను పెంచేందుకు సహకరిస్తారనీ ఆశిస్తున్నాం.

**సంకు సుధాకర్,**
అధ్యక్షులు

**యాపురం వేంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి

మహాసభ ముఖపత్రిక దర్పణంను ప్రతినెలా మీకు రెగ్యు లర్‌గా అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. సమచారంతో పాటు విలువైన సాహిత్యాన్ని అందించే విధంగా దాన్ని తీర్చిదిద్దుతున్నాం. అయితే ఇది చాలా ఖరీదైన వ్యవహారం గనక, మీరు, మీ పరిచయ స్తులు దర్పణం కోసం ప్రకటనలు ఇవ్వాలనీ మనవి చేస్తున్నాం.

దీంతో మీకు తగిన గుర్తింపు లభించడమే కాకుండా, మహాసభకు మీ వంతు సేవలందించిన వారవుతారు. అంతేగాక, ప్రకటనల్ని ఇప్పించిన వారికి దర్పణంలో రాతపూర్వకంగా కృతజ్ఞతలు కూడా తెలుపుతామని మనవి చేస్తున్నాం.

## సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే వెంటనే మాకు రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే చిన్నచిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యా లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు, రివార్డులు పొందినట్లయతే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల గురించి ముందుగా తెలపండి..ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యులకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.

***ఈ దర్పణం ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆశయం.***

# 'కాల్'తోంది

- సంగెవేని రవీంద్ర
సెల్: 099871 45310

నిన్నటిదాకా నన్నావరించి ఉండేవి
మిత్రుడు వెదజల్లిన ఆత్మీయాక్షరాలు
నేడు పలకరిద్దామంటే... ఎక్కడో
అవుటాఫ్ కవరేజీ ఏరియాలో
నెట్‌వర్క్ పారేసుకొని
ఏ దాలర్లను వెతుకుతున్నాడో మరి....

ఆర్తిని ఎస్సెమ్మెస్‌లో కుక్కిపంపుదామంటే
అతడి మెమరీ కార్డులో స్పేస్ ఉన్నట్టు లేదు
జంపై వెక్కిరిస్తోంది నన్ను...
నెట్‌లో గిలగిల కొట్టుకుంటూ
నా స్మృతుల చిలక విలవిలలాడుతోంది...
ఏ కార్పోరేట్ చలువ పంజరంలో
చిలకయ్యాడో..?
చాటింగ్‌కు కూడా మొహం చాటేశాడు
నేను చేస్తున్న కాల్సన్నీ మిస్సవుతుంటే
ప్రాణం దస్సిపోతోంది...
తనువంతా డిస్ప్లేలు అమర్చుకున్నా..
తప్పిపోయి ఎప్పుడైన అప్పియర్ అవుతాడేమోననీ...
ప్చ్.. లాభం లేదు..
నా జ్ఞాపకాల బ్యాటరీ క్రమంగా లోచార్జింగ్ అవుతోంది..
మిత్రమా...!
నా కంటి ఇన్‌బాక్స్‌లో నీ రూపం
లక్షల మేగాఫిక్సల్స్‌గా సలుపుతోంది
నా గుండె కవాటాలన్నీ స్టాండ్‌బైలోనే ఉన్నాయి..
నువ్ టర్నాఫ్ చేస్తున్న ప్రతిసారీ
నేను రిస్టార్ట్ చేస్తూనే వుంటా...
నీ మనసు పొరల్ని తడుతున్న
నా కాల్‌ట్యూన్స్ మోగుతూనే ఉండనీ...
స్విచ్ ఆఫ్ చేసి 'అందుబాటులో లేరు' అనే
నిందాస్తుతి వినిపించకు...
తదారుతున్న నీ మది గోడలపై
పొడిబారుతున్న కొన్ని పలకరింపుల్ని
కట్ చేసి...
కాగితంపై పేస్ట్ చేసి పంపించవూ...?

❀❀❀

## సాహితీ ప్రియులకు శుభవార్త



ముంబయిలోని తెలుగు భాషాభిమానులకు, సాహితీవేత్తలకు, కవులకు, రచయితలకు ఒక శుభవార్త.


ప్రతి పౌర్ణమినాడు 'వెన్నెల ముచ్చట్లు' పేరుతో ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో ఒక సాహితీకార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఇంతవరకు మూడు కార్యక్రమాలు నిర్వహించాం. మున్ముందు ఈ వెన్నెల ముచ్చట్లను మరింత జనరంజకంగా, కవితామయంగా నిర్వహించాలని తలపెట్టాం.

ప్రతి సాహిత్యాభిమాని ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడమే కాకుండా ముంబయిలో తెలుగు భాషావికాసానికి ఆంధ్రమహాసభ చేస్తున్న కృషికి చేయూత నివ్వాలని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో పలు సాహితీఅంశాలపై స్పందించే అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మా మనవి.




- సంగెవేని రవీంద్ర
సెల్: 099871 45310



సుస్వాగతం

# తెలుగు బిడ్డకు స్వాగతం

మహారాష్ట్రకు.. అందులో ముంబయికీ, తెలుగువారికీ, అందులో తెలంగాణ వారికీ మధ్య ఎంతో అవినాభావ సంబంధం ఉంది. ఒకరకంగా ముంబయి మహానగరం తెలుగువారి కర్మభూమిగా చెప్పుకోవచ్చు. మూడు వందల సంవత్సరాల నుండి తెలుగువారు ఇక్కడ నివాసముంటున్నారు. ముంబయి నిర్మాణంలో పాలు పంచుకున్నారు.



ముఖ్యంగా తెలంగాణ ప్రజలను ముంబయి, భీవండి, షోలాపూర్ లాంటి నగరాలు అక్షయపాత్రలా ఆదుకున్నాయి. కరువుకాటకాలతో విలవిలలాడిన తెలంగాణ ప్రజలు ముందుగా వలస వచ్చింది మహారాష్ట్రకే. అత్యున్నత సభ్యత, సంస్కారాలతో కూడిన మహారాష్ట్ర ప్రజలు తెలుగువారిని ఎంతో ఆత్మీయంగా అక్కున చేర్చుకున్నారు. తెలుగువారు కూడా ముంబయిని తమ కర్మభూమిగా భావిస్తూ, మరాఠీ సంస్కృతీ సాంప్రదాయాలతో మమేకం అయ్యారు.

ముంబయి నిర్మాణంతో పాటు పలు సామాజిక, ఆర్థిక, రాజకీయ ఉద్యమాల్లో తెలుగువారు మరాఠీయులతో సమానంగా పాల్గొని తమ కర్మభూమికి న్యాయం చేసేందుకు ప్రయత్నించారు. అందుకే ఈ పవిత్రభూమిపై అప్పుడప్పుడు పరప్రాంతీయులకు వ్యతిరేకంగా కొన్ని ఉద్యమాలు చెలరేగినప్పటికీ తెలుగువారి పట్ల మాత్రం ఎలాంటి వివక్షను చూపలేదు ఇక్కడి జనం.. తెలుగు మరాఠీ అనుబంధం ఎంతో గొప్పగా ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఈ అనుబంధంపై ప్రఖ్యాత రచయిత డా॥బొల్లి లక్ష్మీనారాయణ మరాఠీ పూలంచి తెలుగు సుగంధ్ అని



స్పందించారు. తెలుగువారికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తానున్నాననీ ఆదుకున్నారు. అందుకే ముంబయి తెలుగు జనం ఇప్పటికీ చెన్నారెడ్డిగారిని స్మరించుకుంటారు.

తర్వాత కోన ప్రభాకర్‌రావుగారు కూడా మహారాష్ట్ర గవర్నర్‌గా వచ్చినప్పుడు తెలుగువారు పండగ చేసుకున్నారు. కోనగారు కూడా పలు తెలుగు సంఘాలకు ఎన్నో విలువైన సేవలందించారు. వారు గవర్నర్‌గా ఉన్నప్పుడు మహారాష్ట్రలోని తెలుగు ప్రజలు ఎంతో ధీమాగా ఉండేవారు. ఎంతో గర్వంగా అనుభూతి చెందేవారు. వారి అభిమానానికి దీటుగా కోనగారు కూడా తెలుగువారి పట్ల ప్రత్యేక ఆసక్తిని కనబరిచేవారు.

ఏకంగా ఒక పుస్తకాన్నే రాశారు.

ముంబయిలో తెలుగువారు ఎన్నో ఉన్నత పదవుల్లో కూడా ఉన్నారు. పోలీసు విభాగంలో కేఎల్ ప్రసాద్, డా॥వెంకటేశం, కనకరత్నం, జేడీ లక్ష్మినారాయణ లాంటివారు తమదైన గుర్తింపును పొందారు. కస్టమ్స్‌లో, ఇన్‌కంటాక్స్ విభాగంలో, పౌరసరఫరా శాఖలో, పరిపాలనా శాఖలో కూడా తెలుగువారు ప్రముఖ స్థానాల్లో సేవలందిస్తున్నారు.

గతంలో సోమంచి యజ్ఞన్నశాస్త్రిగారు మున్సిపల్ కమీషనర్‌గా పనిచేసినప్పుడు ఎన్నో తెలుగు సంస్థలతో పాటు దక్షిణాది సంస్థలన్నింటికి ఎంతో సేవ చేశారు. స్థలాల కెటాయింపుతో పాటు పలు రకాల పథకాలను వర్తింప చేశారు. నేటి ఆంధ్రమహాసభ స్థలాన్ని కూడా సోమంచి గారే కెటాయించారు.

అదేవిధంగా కె.పద్మనాభయ్యగారు కూడా బీఎమ్‌సీ కమీషనర్‌గా ముంబయి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. పద్మనాభయ్య సేవల్ని ఇప్పటికీ జ్ఞాపకం చేసుకుంటారు.

అంతకు ముందు మహారాష్ట్ర తొలి స్పీకర్‌గా ఎన్నికైన శీలం సయాజీరావు కూడా తెలుగువారి కోసం ఎనలేని సేవలందించడమే కాకుండా ఈ మరాఠీ గడ్డపై తెలుగు కీర్తిని ఇనుమడింపచేశారు. అంతేగాదు.. మరాఠీని పరిపాలనా భాషగా ప్రవేశపెట్టడానికి కూడా సయాజీరావు ఎంతో కృషిచేసి మరాఠీయుల మనసుల్ని గెలుచుకున్నారు.

మొట్టమొదటి సారిగా ఒక తెలుగు వ్యక్తి మర్రి చెన్నారెడ్డిగారు గవర్నర్‌గా మహారాష్ట్రకు వచ్చినప్పుడు ఇక్కడి తెలుగువారు ఎంతో సంతోషించారు. తెలుగువారి ఆకాంక్షలకు అనుకూలంగా చెన్నారెడ్డిగారు కూడా ఎంతో సానుకూలంగా

ఇప్పుడు... చాలా కాలం తర్వాత మహారాష్ట్రలోని తెలుగు ప్రజలు గర్వపడే మరో సుదినం వచ్చింది.

తెలుగుప్రజలందరికీ సుపరిచితులైన చెన్నమనేని విద్యాసాగర్‌రావుగారు మహారాష్ట్ర గవర్నర్‌గా ఇటీవలే నియమించబడ్డారు. ఈ వార్త సునామీలా తెలుగువారి గుండెల్ని తాకి ఆనందసాగరంలో ముంచెత్తింది. విద్యాసాగర్‌రావుగారి రాకతో మహారాష్ట్ర తెలుగు ప్రజలు ఒక నూతన అధ్యాయం ఆరంభమవుతుందని ఆశిస్తున్నారు. మహారాష్ట్రలో... ముఖ్యంగా ముంబయి, భీవండి, షోలాపూర్ లాంటి నగరాల్లో ఉంటున్న తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనీ, తెలుగు స్వాభిమానం మరొక్కసారి తలెత్తుకుంటుందనీ ఆశావహంగా ఉన్నారు.

కరీంనగర్ జిల్లా, కోనరావుపేట మండలం, నాగారం గ్రామంలో చెన్నమనేని శ్రీనివాసరావు, చంద్రమ్మ దంపతులకు కనిష్ఠపుత్రుడిగా ఫిబ్రవరి 4, 1942లో విద్యాసాగర్‌రావుగారు జన్మించారు. వేములవాడలో స్కూలు చదువు పూర్తి చేసుకున్న విద్యాసాగర్‌రావు ఇంటర్మీడియట్‌ను హైదరాబాద్‌లో చదివారు. సైన్స్ చదువు కోసం మహారాష్ట్రలోని నాందెడ్‌కు చేరుకొని అక్కడ బీఎస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసి 1973 నుండి న్యాయవాద వృత్తిని చేపట్టారు.

న్యాయవాద వృత్తిలో ఉండి జనం ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని పూర్తిగా అవగాహన చేసుకున్నారు. ప్రజాసమస్యలను

వింటూ చలించిపోయేవారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలు ఎలా ఉంటాయో విద్యాసాగర్‌రావుగారికి  పూర్తిగా తెలిసివచ్చాయి. జనం కోసం ఏదైనా చేయాలని అనుకునేవారు.


ప్రధాని ఇందిరా గాంధీ ప్రకటించిన అత్యయిక పరిస్థితిని న్యాయవాదిగా విద్యాసాగర్‌రావుగారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఫలితంగా జైలు పాలయ్యారు. దాంతో వారిలో ప్రజాజీవితంలో చేరాలన్న ఆకాంక్షకు మరింత బలం చేకూరింది. ఇందిరా గాంధీకి చెందిన కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా జనసంఘ్ పార్టీలో చేరిపోయారు.

పలు పార్టీల మిశ్రమం జనతాపార్టీ తరఫున 1980లో కరీంనగర్ లోక్‌సభ నియోజక వర్గం నుండి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ శాసన సభకు విద్యాసాగర్‌రావుగారు వరుసగా మూడు సార్లు ఎన్నికై హాట్రిక్ సాధించారు. 1985, 1989, 1994 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా, మెట్‌పెల్లి శాసన సభ నియోజక వర్గం నుండి విద్యాసాగర్‌రావుగారు వరుసగా శాసన సభకు ఎన్నికయ్యారు. 1998లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ నియోజక వర్గం నుండి లోక్‌సభకు 98వేల బంపర్ మెజారిటీతో ఎన్నికై తొలిసారి లోక్‌సభలో ప్రవేశించారు. ఆ తర్వాత 1999లో జరిగిన ఎన్నికల్లో కూడా రెండవ సారి లోకసభకు ఎన్నికయ్యారు.

విద్యాసాగర్‌రావుగారు గెలుపోటములకు అతీతంగా తెలుగు ప్రజల అభిమానాన్ని చూరగొన్న కొందరు నాయకుల్లో అగ్రశ్రేణికి చెందుతారు. ఫలితాలు ఎలా వచ్చినా ప్రజల గుండెల్లో ఆయనకున్న సుస్థిరస్థానాన్ని ఎవరూ తొలగించలేరు.

కొంత కాలం ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులుగా కూడా కొనసాగారు.

1999లో అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో కేంద్ర సహాయక గృహమంత్రిగా సేవలందించారు. ఆ తర్వాత ఆయనను  వాణిజ్య మరియు పరిశ్రమల శాఖకు బదిలీ చేశారు.



ఏ విభాగంలో విధులు నిర్వహించినా విద్యాసాగర్‌రావుగారు తనదైన శైలితో సత్ఫలితాలు రాబట్టడంలో కృతకృత్యులయ్యారు. వాజ్‌పేయిలాంటి వారి మన్ననలు పొందారు.

అంతేగాక, పలు కేంద్ర ప్రభుత్వ కమిటీల్లో సభ్యుడిగా సేవలందించారు.

73 సంవత్సరాల వయస్సులో కూడా వృద్ధాప్యాన్ని ఏ మాత్రం దగ్గరకు రానీయకుండా చలాకీగా, హుషారుగా, యువకుడిగా విద్యాసాగర్‌రావుగారు నేటి యువతరాన్ని సవాల్ చేస్తుంటారు. రాజకీయ నాయకులంటే లావుపాటి బొర్రతో, గాంధీ టోపీతో, ఖద్దరు దుస్తులతో టిపికల్‌గా ఉండే దృశ్యమే కళ్ళముందు కదలాడుతుంది. కానీ విద్యాసాగర్‌రావుగారు ఆధునిక వస్త్రధారణతో కళకళలాడుతుంటారు. రెండు తరాలను ప్రభావితం చేసిన విద్యాసాగర్‌రావుగారు ఆధునిక సాంకేతిక శాస్త్రపరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటారు.

దేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై ఆయనకు అవగాహన ఉంది. నదుల అనుసంధానం గురించి సమగ్రమైన అవగాహన కలిగిన విద్యాసాగర్‌రావుగారు భారీ నీటిపారుదల ప్రాజెక్టుల కంటే చిన్న చిన్న ప్రాజెక్టులు నిర్మిస్తే సాగునీటికి, తాగునీటికి అనుకూలంగా ఉంటుందని విశ్వసిస్తారు.

దొరల కుటుంబం నుండి వచ్చినప్పటికీ విద్యాసాగర్‌రావుగారు హమేశా ప్రజల పక్షాన నిలిచి పోరాడారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ ఏర్పాటైతేనే బడుగు బలహీన వర్గాలు బాగుపడతాయనీ విశ్వసించిన విద్యాసాగర్‌రావు గారు తెలంగాణ ఏర్పాటుకు బీజేపీ పూర్తిస్థాయిలో కట్టుబడి ఉండేలా కృషిచేశారు.

విద్యాసాగర్‌రావుగారికి సినిమాలు చూడడం అంటే ఇష్టం. అంతేగాక ఒక సినిమాలో ముఖ్యమంత్రి పాత్రను కూడా పోషించారు. జనం మధ్య  ఉండడం, ఎప్పటికప్పుడు జనం సమస్యల్ని తెలుసుకోవడం వారి దినచర్యలో ఒక భాగం. అధికారం ఉన్నా లేకపోయినా, ప్రజాప్రతినిధిగా ఎన్నికైనా కాకపోయినా విద్యాసాగర్‌రావుగారి చుట్టూ జనం ఎప్పుడూ గుంపులు గుంపులుగా ఉంటారు. ప్రజల మధ్య ఉండడం వారికి ఒక వ్యసనంలా ఉంటుంది.

ముంబయి తెలుగువారితో విద్యాసాగర్‌రావుగారికి ప్రత్యేక అనుబంధం ఉంది. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు పలుమార్లు ముంబయి పర్యటనకు వచ్చిన ప్రతిసారి తెలుగు వారికి సమాచారం అందించి వారిని కలిసేవారు. ఏ పదవి లేనప్పుడు కూడా విద్యాసాగర్‌రావుగారు ముంబయికి వస్తే తెలుగువారు వారిని కలిసేందుకు భారీ సంఖ్యలో వెళ్ళేవారు.



తనవద్దకు వచ్చిన ప్రతివ్యక్తిని ఎంతో ఆదరంగా పలకరిస్తారు. చిరునవ్వు ఆయన పెదవులపై స్థిరంగా కదలాడుతుంది. గుబురు మీసాల చాటున వారి వ్యక్తిత్వం ఉన్నతంగా ప్రస్ఫుటమవుతుంది. అందంగా పుట్టడం విద్యాసాగర్‌రావుగారి తల్లిదండ్రులు చేసుకున్న పుణ్యమైతే ఆ అందానికి మరింత ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని జతచేసి ప్రజల గౌరవాభిమానాలను పొందడం విద్యాసాగర్‌రావుగారి ప్రతిభే అని చెప్పాలి.

చాలా కాలం తర్వాత ఒక తెలుగు వ్యక్తి మహారాష్ట్రకు గవర్నర్‌గా రావడం ఎంతో గర్వించాల్సిన విషయం. విద్యాసాగర్‌రావుగారు ఒక గవర్నర్‌గా దేశం యావత్తు గర్వించే స్థాయిలో వ్యవహరించాలనీ, తెలుగువారికి అండదండగా ఉంటూ, తెలుగువారి సమస్యల నివారణకు తన వంతుగా కృషిచేయాలనీ, తెలుగువారితో పాటు మహారాష్ట్ర జనం గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకోవాలని మనసారా కోరుకుంటూ... ఆంధ్రమహాసభ తరఫున వారికి శుభాకాంక్షలందిస్తున్నాం.



# అమ్మ – పెద్దమ్మ


– డా॥పాము మనోహర్
సెల్: 077769 35609


మా అమ్మ తెలుగు
మా పెద్దమ్మ మరాఠీ
అమ్మ కడుపునుండి పుట్టాను
పెద్దమ్మ ఒడిలో పెరిగాను
అమ్మ భాష జిలేబీ
తీయదనం తీపి ఘనం
పెద్దమ్మ భాష గులాబీ
సౌరభాల సుగంధం
దేశభాషలందు తెలుగు లెస్స అంటూ
విశ్వవినీలాకాశంలో తెలుగు
జండాను ఎగరవేశారు
శ్రీకృష్ణ దేవరాయలు...
ధర్మోరక్షతి: రక్షిత: అంటూ
గగన సీమలో కాషాయ పతాకాన్ని
ఆవిష్కరించారు ఛత్రపతి శివాజీ...
ఆట వెలదులు రాసిన
సాటిలేరనిపించుకున్నారు వేమన...
అభంగాలు రాసి
మేటి అనిపించుకున్నారు తుకారాం...
త్రయంబకేశ్వర్‌లో జన్మించి గోదావరి
పరుగులెత్తుతూ
బాసర ధర్మపురి భద్రాచలం
రాజమండ్రి మీదుగా తూర్పు గోదావరి
పశ్చిమ గోదావరిగా విరాజిల్లెను...
శిరిడీలో సాయిబాబా
పుట్టపర్తిలో సత్యసాయిబాబా
తెలుగు మరాఠీల సామరస్యం
పదికాలాలు వర్ధిల్లాలి...!!

ఆపాత మధురం

దర్పణం

- ఖైరి రామస్వామి
9890301633

# తీపి గురుతులు

నేను వర్లీ బి.డి.డి చాల్ నెం. 84 మూడవ అంతస్తుపైన యున్న పురపాలక సంఘం తెలుగు మాధ్యమిక ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి వరకు చదువుకొన్నాను. అప్పటి స్థానిక కమ్యూనిస్టు నగర సేవకులు ప్రహ్లాద్ కుర్ణే బి.డి.డి. చాల్‌లో ఉంటున్న తెలుగు వారికి తెలుగు పాఠశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

84 నెం. బిల్డింగ్ లో నాలుగు గదులలో పాఠశాల నడిచేది. మేము 91 నెం. బిల్డింగ్‌లో ఉండేవాళ్ళము. చాలా దగ్గంగా యున్నందున నాలుగవ తరగతి వరకు చదువును చాలా సులువుగా సాగింది. అక్కడ అయిదవ తరగతి లేకపోవడంతో డిలైల్ రోడ్డులోని పురపాలక సంఘం ఉన్నత మాధ్యమిక తెలుగు పాఠశాలలో 5 వ తరగతిలో చేరాను. నా భవిష్యత్తు గురించి ఆలోచించిన మా నాయనగారు నన్ను అక్కడి నుండి మాటుంగాలోని యింగ్లీషు మాధ్యమంలో నడుస్తున్న తెలుగు స్కూలు "ఆంధ్ర ఎడ్యుకేషన్ సోసైటి హైస్కూలులో" చేర్పించారు.


ఆ స్కూలు నాకు చాలా దూరం. యింటినుండి 'వేస్టర్న్ రైల్వే' లోవర్ పరేల్ స్టేషన్‌కు నడక, అక్కడి నుండి రైల్లో 'మాహిమ్ జంక్షన్'కు, అక్కడ రైలుమారి, హార్బర్‌లైను మాహిమ్ నుండి కింగ్స్‌సర్కిల్ వరకు రైల్లో, అక్కడ స్టేషన్ నుండి క్రిందికి దిగగానే స్కూలు. ఈ రకంగా నా ప్రయాణం పోను ఒక గంట రాను ఒక గంట సాగేది. అకస్మాత్తుగా తెలుగు మాధ్యమం నుంచి యింగ్లీషు మాధ్యమంలోకి మారినందుకు నాకు ఏదో కొత్తలోకంలోకి వచ్చినట్టుగా అనిపించేది. నాతోపాటు వర్లీనుండి వచ్చే వారితో స్కూలుకు కలిసి వచ్చేవాడిని. ఈ స్కూల్లో తెలంగాణా, కోస్తాంధ్ర అనే బేధాలు లేకుండా విద్యార్థులమంతా ఎంతో ఐకమత్యంగా ఉండేవాళ్ళం.

మాకు అప్పుడు రామదాసు మాస్టరు 5వ తరగతి ఇంగ్లీషు బోధించేవారు. మాస్టారు, టీచర్లు అందరు నిజాయితీతో మాకు విద్య బోధించేవారు. ప్రధానోపాధ్యయురాలిగా శ్రీమతి కృష్ణవేణి శేషాచారి గారు చాలా సంవత్సరాలు ఉన్నారు. జగేటి పరీక్షిత, సత్యనారాయణ, అభయాకర్, కృష్ణకుమారి, రుక్మిణి, రామదాసు మొదలగు గురువులు ఉండేవారు.

తెలుగు మాధ్యమం నుండి నేరుగా ఇంగ్లీషు మాధ్యమం అయిదవ తరగతిలోకి మారినందుకు యింటి దగ్గర కొన్ని రోజులు యింగ్లీషు ట్యూషను చదువు కొన్నాను. అయిదవ తరగతిలో మొత్తం తరగతిలో ఉత్తీర్ణతలో నాకు రెండవ ర్యాంకు వచ్చినాది.

అప్పుడు ఆంధ్ర మహాసభలోనే స్కూల్‌డే మరియు యితర కార్యక్రమములు జరిపేవారు. ఆ సంవత్సరం స్కూల్‌డే కార్యక్రమానికి ప్రముఖ తెలుగు, హిందీ హీరోయిన్ వహీదా రేహ్మాన్‌గారు ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఆమె చేతుల మీదుగానే నాకు ఒక మంచి యింగ్లీషు, సైన్సు పుస్తకం బహుమతిగా యివ్వబడినది.

అదే నాకు మధురమైన అనుభవం. అప్పటి నుండి నాకు ఆంధ్రమహాసభ యొక్క అనుబంధం యిప్పటిదాకా కొనసాగుతూనే ఉన్నది.



❀❀❀

**మనవి:** ఎనిమిది దశాబ్దాల చరిత్ర కలిగిన ఆంధ్రమహాసభతో ఎందరో సభ్యులకు ఎన్నో మధురానుభూతుల అనుబంధం పెనవేసుకొని ఉంది. అలాంటి అనుభూతుల్ని, అనుభవాల్ని మాకు రాసి పంపండి.. 'ఆపాతమధురం' శీర్షికలో ప్రచురిస్తాం.. ఆనాటి మీ సుమధుర జ్ఞాపకాలను మరోసారి నెమరువేసుకొండి.. అందరితో పంచుకొండి..!



# ముంబయిలో తెలుగు గణపతులు




నడిమెట్ల యెల్లప్ప
సెల్ - 098927 74021


**ముంబయిలో గణేషోత్సవాలు చాలా ఘనంగా జరుగుతాయి. నిజం చెప్పాలంటే మరాఠీయులకు విఘ్నాధిపతి పూజలన్నా, వినాయక చవితి సందర్భంగా చేసే వేడుకలన్నా ఎంతో ఆసక్తి.. భక్తి..**

ప్రాచీన వేదకాలం నుండి కూడా వినాయక చవితి సందర్భంగా పూజలు నిర్వహించడం అనివార్యంగా వస్తోంది. అయితే ఈ వేడుకల్ని దేశవ్యాప్తంగా సార్వజనిక గణేషోత్సవాలుగా మార్చింది మాత్రం లోకమాన్య బాల గంగాధర్ తిలక్ గారే.. వినాయక వేడుకల పేరుతో జనాల్ని సంఘటితంగా చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ వినాయక వేడుకలు నేడు దేశవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు.

బెంగాల్‌లో దేవీ నవరాత్రులు ఎంత వైభవోపేతంగా నిర్వహిస్తారో ముంబయిలో గణపతి వేడుకలు కూడా అంతే ఘనంగా నిర్వహిస్తారు. మరాఠీయుల్లో ఎక్కువ శాతం మంది తమ ఇండ్లల్లో వినాయకుడిని ప్రతిష్ఠించుకొని నిత్యపూజలు నిర్వహిస్తారు. ఇంటిల్లిపాది మొత్తం సాంప్రదాయ పద్ధతుల్లో ఉపవాసం ఉండి పూజలు చేస్తారు. ముంబయిలో ఉంటున్న కోంకణ్, మరాఠ్వాడా, విదర్భ ప్రాంతాలకు చెందిన మరాఠీ ప్రజలు తండోపతండాలుగా గణపతి ఉత్సవాలు జరుపుకునేందుకు తమతమ స్వగ్రామాలకు వెళ్తారు. ప్రభుత్వం ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులు, రైళ్ళు ఏర్పాటు చేస్తుంది. అయినప్పటికీ జనం వేలాది ప్రైవేట్ బస్సులను ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుంది.



మహారాష్ట్రలో వినాయక చవితి అంటే ప్రతి ఇంటి పండగ.

ముంబయిలో ఈ వినాయక వేడుకలు అత్యంత భారీ ఎత్తున జరుగుతాయి. ప్రతి గల్లీలో, ప్రతి వాడలో, ప్రతి భవనంలో గణేశ మండళ్ళు గణేశుని విగ్రహాన్ని ప్రతిష్టిస్తాయి. ప్రతిష్టించిన రోజు నుండి 11 రోజుల వరకు ప్రతి రోజు రోడ్లన్నీ గణేశుడి వేడుకలతో నిండిపోతాయి. మూడు రోజుల వినాయక నిమజ్జనం, అయిదు రోజుల నిమజ్జనం, మధ్యలో గౌరీ నిమజ్జనం.. చివరకు 11వ నాడు ముంబయి మొత్తం గణేశ నిమజ్జనం కోసం స్థంబించిపోతుంది.

స్థాపించిన రోజు నుండి ముంబయిలో ప్రతి రోజు పండగలాగా ఉండడం ఇక్కడ విశేషంగా చెప్పుకోవాలి.

ప్రధానంగా వినాయక వేడుకలు మరాఠీయుల ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం ముంబయిలో అన్ని రాష్ట్రాల ప్రజలు వినాయక వేడుకల్ని ఘనంగా జరుపుకోవడంలో పోటీ పడుతున్నారు. ఇదే కోవలో తెలుగువారు కూడా వినాయక ఉత్సవాల్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.

ముంబయిలో మరాఠీయులకు అత్యంత సన్నిహితులంటే మన తెలుగువారే.. తెలుగు, మరాఠీ సంస్కృతి, సాంప్రదాయాల్లో ఎంతో స్వామ్యముంది. భాషాపదాలు కూడా చాల మట్టుకు తెలుగు లాగే సంస్కృతాధారంగా ఏర్పడ్డవే.. కొన్ని పదాలు తెలుగు పదాల్లాగే ఉంటాయి. అంతేగాక జీవన శైలి కూడా దాదాపు ఒకేలా ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా పోలికలతో ఉంటాయి.

ముంబయిలో తెలుగువారు పలు తెలుగు సంస్థల్ని స్థాపించుకొని తెలుగు భాషా సంస్కృతుల్ని కాపాడుకోవడంతో పాటు మరాఠీ జీవనశైలితో కూడా పూర్తిగా మమేకం అయ్యారు. తెలుగువారిలాగా మరే రాష్ట్రానికి చెందినవారు మరాఠీకరణ చెందలేదు.

ముంబయిలో వర్లీ ప్రాంతం తెలుగు కేంద్రంగా పేరుపొందింది. ఇక్కడ తెలుగు సంఘాలు కూడా ఎక్కువే. తెలుగు కార్యక్రమాలు కూడా ఇక్కడ ప్రతిరోజూ జరుగుతుంటాయి. వర్లీలోని కొన్ని సంఘాలతో పాటు ముంబయిలోని విభిన్న ప్రాంతాల తెలుగు గణపతుల గురించి సంక్షిప్త సమాచారం ఇక్కడ ఇస్తున్నాం.

**జాగృతి స్పోర్ట్స్ క్లబ్:**



వర్లీలో పలు సామాజిక, క్రీడా కార్యక్రమాల నిర్వహణలో పేరుపొందిన జాగృతి స్పోర్ట్స్ క్లబ్ వారు ప్రతిష్ఠించే వినాయకుడికి 'మొక్కులు తీర్చే దేవుడి'గా పేరుంది. 1972 నుండి ఈ సంస్థ వారు వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సంస్థవారు అత్యంత భారీగా సెట్‌వేసి గణేషున్ని స్థాపిస్తారు. 11 రోజుల పాటు ఈ వినాయకుడిని దర్శించుకునేందుకు జనం బారులు తీరుతారు. గణేశుడి మండపం తీర్చిదిద్దడంలో ప్రతి సంవత్సరం వైవిధ్యం పాటిస్తారు. నిమజ్జనం రోజు వేలాది మందితో గణనాయకుడికి వీడ్కోలు పలుకుతారు. ముంబయిలో దర్శించాల్సిన గణపతుల్లో ఈ గణపతి కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు. ఇది తెలుగువారి సంస్థకు చెందినది కావడం గర్వకారణం.

**ఆంధ్రమహాసభలో గణేశోత్సవం:**



# ఆత్మఘోష

– గాలి మురళీధర్
సెల్ నం: 099678 29399

సాహితీ దర్పణం

మానును నేను..

మనసున్న దానిని నేను
నేనూ జీవినే..
నిర్జీవిని కానే కాను..
ఆకులు అలములు అడగకనే ఇస్తా..
పూలు పళ్ళూ ప్రేమతో ఇస్తా...
నీడను నేనై అలసట తొలిగిస్తా..
రుతువుల భ్రమణంలో ఇరుసై నిలుస్తా..
నీ ప్రాణానికి మూలమైన గాలిగా వీస్తా..
మరి...
మనిషివి నువ్వు..
మనసున్న వాడివి నువ్వు...
తగునా నీకిది సోదరా..?
పారలతో రంపాలతో నన్ను
నరుకుతుంటావు...
క్రూరంగా నన్ను కూల్చేస్తుంటావు..
అయినా నీపై నాకు కోపం లేదు..
విరిగినా ఒరిగినా నీ ఇంటికి గడపను నేనే
పై కప్పుగా మారి ఇచ్చే రక్షణ నేనే..
నీకు బట్టను నేనే.. నీ పొట్టకు ఆసరా నేనే
పుట్టిన ప్రతి బిడ్డకు తొట్టెను నేనే
చివరకు నీ కాడికి కట్టెను నేనే...
నన్ను కూల్చే ముందు
నిన్ను నువ్వు చూసుకో..
నా మనుగడే నీకు ఆధారం
అది ముందు తెలుసుకో...!!



తెలుగువారి మాతృసంస్థగా పేరుపొందిన ఆంధ్రమహాసభలో కూడా ప్రతి సంవత్సరం గణనాయకున్ని ప్రతిష్ఠిస్తారు. సభ్యుల, శ్రేయోభిలాషుల, తెలుగు ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ వేద మంత్రాలతో పూజలు నిర్వహిస్తారు. వందలాది మంది సభ్యులు, సభ్యులు కానివారు, వివిధ కారణాల వల్ల ముంబయికి వచ్చి, ఆంధ్రమహాసభలో బసచేసిన వారు ఈ గణేశుడికి నిత్యపూజలు నిర్వహిస్తారు.

భాషా, సాహితీ సంస్కృతుల పరిరక్షణతోపాటు ఆధ్యాత్మికంగా కూడా ఆంధ్రమహాసభ అందిస్తున్న తనవంతు సేవల్లో భాగంగా ప్రతిష్ఠించిన ఈ గణేశుడు సభ్యుల మనోకామనలను పూర్తి చేస్తాడనే విశ్వాసం జనంలో ఉంది.

## నెహ్రూ నగర్ సార్వజనిక గణేశోత్సవం:



శ్రీరాం మిల్లుకు సమీపంలో... దాదాపు అంతా తెలుగువారే నిర్వహించే ఈ నెహ్రూనగర్ గణపతిని దర్శించుకునేందుకు జనం ఎంతో ఆసక్తి కనబరుస్తారు. ఈ గణేశోత్సవ నిర్వాహకులు సందర్శకుల పట్ల విశేషమైన శ్రద్ధ కనపరుస్తారు. వీరు ఈ విఘ్నహరుడి వేడుకల్లో భాగంగా నిర్వహించే సత్యనారాయణ పూజ నాడు దాదాపు తెలుగు ప్రముఖులందరినీ ఆహ్వానించి సన్మానిస్తారు.

సాధారణంగా ప్రతి గణేశ మండలిని సందర్శించేందుకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు రావడం సహజం. నెహ్రూనగర్ గణేషుడ్ని దర్శించేందుకు కూడా అన్ని పార్టీల నాయకులు తరతమ బేధం లేకుండా విచ్చేస్తారు. చెప్పుకోదగ్గ తెలుగువారి గణనాయకుల్లో ఇది ఒకటి అనడం అతిశయోక్తి మాత్రం కాదు.

## అరవింద్‌నగర్ సార్వజనిక గణేశోత్సవం:



ముంబయి గణపతుల్లో కొన్ని గణపతులకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. దేవుడొక్కడే అయిన స్థలప్రభావానికి ప్రాముఖ్యత లభిస్తుంది. కొన్ని గణనాయకులకు కోరిన కోర్కెలు తీర్చే గణేశుడిగా ప్రచారం జరుగుతుంటుంది. అందుకే జనం భారీ సంఖ్యలో ఆ గణేశవిగ్రహాన్ని దర్శించుకుంటారు. కాస్త ఇరుకు సందిలో ఏర్పాటు చేసినప్పటికీ అరవింద్ నగర్ గణపతికి ఈ ప్రాంతంలో ఎంతో పేరుప్రఖ్యాతులు ఉన్నాయి.

తెలుగు బహుళ ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతంలో ఉన్న మహిళలు, పిల్లలు, వృద్ధులతో సహా ప్రతిరోజు ఈ గణపతిని దర్శించుకునేందుకు దూరదూర ప్రాంతాల నుండి జనం వస్తుంటారు. తెలుగువారి గణపతుల్లో ఈ అరవింద్‌నగర్ గణపతికి కూడా ఎంతో ప్రాముఖ్యత ఉంది.

ఇంతేగాకుండా, అంటాప్ హిల్ ప్రాంతంలో సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు, గోవండిలో గీతావికాస మండలి వారు, నవీ ముంబయిలో కొన్ని తెలుగు సంస్థలు, కమాటిపురాలో కూడా భారీ ఎత్తున తెలుగువారు వినాయకుడి వేడుకల్ని నిర్వహించి తెలుగువారు తమదైన సాంప్రదాయాన్ని పాటిస్తున్నారు.

॥సర్వేజన సుఖినోభవంతు॥





# మూగవోయిన తెలుగు


బడుగు విశ్వనాథ్
సెల్ - 098695 79968

## గీత... రాత... చేత...!

'బాపు...'

**ఈ పేరు వింటేనే ఏదో తెలియని పులకరింత... ఏదో తెలియని అనుభూతి.. ఏదో తెలియని పలవరింత.. అచ్చమైన తెలుగుతనంతో నిత్యం మన జీవితంలో మురిపించే బాపు బొమ్మ మన తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక. బాపు చేతిలో అక్షరమైనా.. అమ్మాయైనా అపురూపంగా మెరిసిపోవాల్సిందే...**



బాపు తీసిన చలన చిత్రాల్లో ప్రతి ఒక్కటి ఒక్కో అపూర్వ కళాఖండంగా పేరుపొందాయి. ప్రతి చిత్రం మనల్ని కవ్విస్తుంది.. నవ్విస్తుంది.. అప్పుడప్పుడు కన్నీళ్ళు కూడా తెప్పిస్తుంది. బాపు చిత్రం అంటే ఎన్నో వైశిష్టాలతో వెలిగిపోతుంది.

యాభై ఏళ్ళ చలన చిత్రకారుడు, 65 ఏళ్ళ చిత్రకారుడు... 81 ఏళ్ళ చరిత్రకారుడు ఇప్పుడు మన మధ్యలో భౌతికంగా లేరు. కానీ ఆయన తీసిన చిత్రాలు, గీసిన బొమ్మలు తెలుగు అనే పదం బతికున్నంత కాలం మనల్ని గిలిగింతలు పెడుతూనే ఉంటాయి.

బాపు సినిమాల్లో హీరోయిన్లు అచ్చమైన తెలుగు అందానికి ప్రతీకగా నిలుస్తారు. బాపు గీసిన బొమ్మ అప్సరసల్ని కూడా సిగ్గుపడేలా చేస్తాయి. అందమంటే బాపు బొమ్మదే.. ఒక్కసారైన బాపు కుంచెద్వారా.. బాపు సినిమాల్లో హీరోయిన్‌గా మెరవాలని అనుకోని అమ్మాయిలు ఎవరూ ఉండరు.. ఒక్కసారైనా 'బాపు బొమ్మలా ఉన్నావు..' అనే మెచ్చుకోలును కోరుకోని అమ్మాయిలు అసలే ఉండరు.

తెలుగు సంస్కృతిని, సాంప్రదాయాల్ని, అందాల్ని బాపు చూపించిన తీరుగా ఇంతవరకు తెలుగు నాటనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా ఎవరూ చూపించలేదు. బాపు మూర్తీభవించిన తెలుగుతనానికి నిదర్శనం. అత్యంత సామాన్యమైన గీతలతో అమ్మాయిల్ని అత్యంత అద్భుత సౌందర్యరాశులుగా చిత్రీకరించడం బాపు ప్రత్యేకత. బాపు బొమ్మ అంటే ఒక బ్రాండ్... బాపు బొమ్మ అంటే ఒక ట్రెండ్..

1967లో 'సాక్షి' సినిమాతో ప్రారంభమైన బాపు సినీ ప్రస్థానం 2013లో 'శ్రీరామ రాజ్యం'తో అంతమైంది. బాపు నేడు మనకు లేరు. కానీ బాపు చిత్రాలు చిరస్థాయిగా మనతోనే ఉంటాయి. బాపు చిత్రాలు ప్రతి ఒక్కటి మరొకదానితో పోలిక లేకుండా ఉండడం బాపు లోని దర్శకత్వ ప్రతిభకు నిదర్శనం.

బాపుకు రామాయణ, భాగవతాలంటే ఎంతో ఇష్టం. అందుకే ఆ కథల ఆధారంగా

ఎన్నో పౌరాణిక చిత్రాల్ని కన్నుల పండువుగా మనకు అందించారు. బాపుకు రాముడంటే ఎంతో భక్తి.. రక్తి.. శ్రీరాముడంటే కేవలం ఎన్టీయార్ అని అనుకునే కాలంలో సామాజిక సినిమాల హీరోగా పేరుపొందిన శోభన్‌బాబును శ్రీరాముడి పాత్రలో తీసుకొని ప్రేక్షకుల్ని ఒప్పించారు.. మెప్పించారు.. ఇతి అనితరసాధ్యం...

కలగాపులగంగా కనిపించే బాపు రాతలో కూడా ఒక లయ ఉంది. అలవోకగా రాసినట్లు కనిపించినా బాపు చేతిరాతలో ఒక రసభరిత విన్యాసం ఉంది. అందుకే బాపు రాత 'బాపు ఫాంట్'గా మనల్ని నిత్యం అలరిస్తూనే ఉంది.. భౌతికంగా బాపు మనకు దూరమైన ఆయన చేతి రాత తెలుగుతనానికి ప్రతీకగా చరిత్రలో నిలిచిపోయింది.

బాపు గొప్ప మానవతావాది. తన జీవితంలో ఎప్పుడు కూడా ఏ ఒక్కరినీ నొప్పించింది లేదు. ఎంతో హాయిగా ఉండేవారు. అందరితో ప్రేమగా మెదిలేవారు. ఎంతో గొప్ప దర్శకుడైనా ఎంతో అణుకువగా ఉండేవారు. తనకు సంబంధం లేని విషయాల్లో ఏనాడు కల్పించుకోలేదు. మెచ్చుకున్నా, నొప్పించినా తేలికగా తీసుకునేవారు.

బాపు గొప్ప సహృదయుడు.. తను గీసిన బొమ్మలకు ఏనాడు పారితోషికం ఆశించలేదు. ఎందరో రచయితల పుస్తకాలకు అద్భుతమైన ముఖచిత్రాలను గీసి ఆ పుస్తకాల స్థాయిని పెంచారు. ఒక మంచి కథ చదివినా, ఒక కవిత నచ్చినా వెంటనే ఆ రచయితకు ఫోన్ చేసి అభినందించేవారు. అంతటి సహృదయత ఆ స్థాయి వ్యక్తిలో చాలా అరుదుగా ఉంటుంది. బాపు ది ఒక అరుదైన వ్యక్తిత్వమే మరి...!

విశ్వనాథ సత్యనారాయణ రాసిన 'రామాయణ కల్ప వృక్షం' పుస్తకాన్ని విమర్శిస్తూ రంగనాయకమ్మ 'రామాయణ విషవృక్షం' అనే పుస్తకాన్ని ప్రచురించారు. ఆ పుస్తకానికి ముఖచిత్రం వేయమని కోరుతూ, ఒక బ్లాంక్ చెక్కును ఆమె బాపుకు పంపించారట.. బాపుకు రాముడంటే ప్రాణం. రంగనాయకమ్మ కావాలని బాపును నొప్పించాలని చేసిన ఆ చర్యకు బాపు ఏ మాత్రం చలించకుండా అదే చెక్కుపై 'రామ.. రామ...' అని రాసి తిరిగి పంపించారట.. ఇతరుల్ని నొప్పించడం బాపు చరిత్రలోనే లేదు..

బాపు గొప్ప స్నేహశీలి. బాపు రమణ స్నేహం ప్రపంచానికే ఆదర్శం. రెండు దేహాలు, ఒక ఆత్మగా స్నేహాన్ని పంచుకున్నారు.. పెంచుకున్నారు. బాపు రమణ స్నేహం స్నేహానికే గర్వకారణంగా నిలిచిపోయింది. బాపు సినీరంగానికి రాకపూర్వం రమణ రచయితగా పేరుపొందారు. పలువురు దర్శకుల కోసం రాశారు. కానీ బాపు సినీరంగ ప్రవేశంతో రమణ




బాపు చిత్రాలకే పరిమితం అయ్యారు. బాపు ఉన్న చోట రమణ, రమణ ఉన్న చోట బాపు అనివార్యంగా ఉండేవారు.

రమణ అప్పటికే 'ముళ్ళపూడి వెంకటరమణగా' చలన చిత్రరంగానికి సుపరిచితులు. తనకంటూ ఒక గుర్తింపును పొందారు. కానీ బాపు రంగ ప్రవేశంతో బాపు పేరుతోనే పెనవేసుకుపోయారు. బాపు రమణగానే తమ గుర్తింపును నిలుపుకున్నారు.

రమణ అకాల మరణంతో బాపు ఎంతో కృంగిపోయారు. ఇటీవలి కాలంలోనే బాపు ధర్మపత్ని భగీరథమ్మ కూడా దూరం కావడంతో బాపు పూర్తిగా ఏకాకి అయ్యారు.

ప్రచారాలు, ఆర్భాటాలు, కీర్తికండూతికి దూరంగా ఉండే బాపుకు ప్రభుత్వం తరపున సరైన గుర్తింపు లభించలేదు. పెప్సీలు, కోలాలు అమ్ముకోవడమే కాకుండా తనకు తాను వేలం వేయించుకునే వారికి కూడా 'భారత రత్న'లు లభిస్తున్న తరుణంలో బాపులాంటి అద్వితీయ దర్శకునికి 2013 వరకు పద్మశ్రీ కూడా లభించలేదు.





అయినా బాపు గౌరవం తగ్గిందేమీ లేదు. జనసామాన్య హృదయాల్లో బాపు స్థానం అనిర్వచనీయం. పద్మశ్రీకే గౌరవం తెచ్చిపెట్టిన బాపు పదవుల కోసం, బిరుదుల కోసం ఏనాడు లాలూచీ పడలేదు.

బాపు బతికి లేకున్నా ఆయన బొమ్మలు, చిత్రాలు, వ్యంగ చిత్రాలు నిత్యం ఆయన బతికున్న అనుభూతిని మనకు కల్గిస్తుంటాయి. **'కొంటె బొమ్మల బాపు / కొన్ని తరముల సేపు / గుండెలూయలూపు / ఓ కూనలమ్మా..** అని ఆరుద్ర బాపు బొమ్మలకు కితాబిచ్చారు.

1933, డిసెంబర్ 15 నాడు సత్తిరాజు లక్ష్మీనారాయణగా జన్మించిన బాపు తన అసలు పేరుతో గాక బాపు గానే ప్రపంచ ప్రసిద్ధులు. మనకు నచ్చని గుణాలన్నీ చెడ్డవి అనుకోవడం చాలా పెద్దతప్పు అని తెలుసుకుంటే స్నేహదీపం అఖండంగా వెలుగుతుందని స్నేహాన్ని గురించి గీతభోద చేసేవారు బాపు. అందుకే అంతో ఇంతో కోపిష్టిగా పేరున్న బాపుతో రమణ స్నేహం గండదీపంగా చివరి వరకు వెలుగుతూనే ఉంది.

ఆగస్ట్ 31 నాడు ఆ చిత్రదీపం ఆరిపోయింది. అతడి చేతిలో గర్వంగా వెలిగిపోయిన కుంచె కన్నీటి సంద్రమైంది. ముఖచిత్రాలన్నీ మూగవేదనకు గురయ్యాయి. చలన చిత్రాలు చలనరహితంగా మారి అశ్రుపర్యంతమయ్యాయి.

బాపు లేరు.. ఇది నిజం.. కానీ బాపు లేకపోయినా ఆయన సృష్టించిన తెలుగు గీత.. చేత.. రాత చిరస్థాయిగా జనం గుండెల్లో నిలిచి ఉంటుంది.. నేడు బాపు భౌతికంగా మన మధ్య లేకపోవచ్చు కానీ తెలుగు వారి గుండెల్లో శాశ్వతంగా జీవించే ఉంటారు..

ఇది కూడా నిజమే..!!

# రాద్ధాంతోపాఖ్యానం

సాహితీ దర్పణం

పరిణామ క్రమ
మంత్రోపదేశం
తప్పుగా ఇచ్చాడు ఆ
డార్వినయ్య సిద్ధాంతి.

మానవజాతి ఒక్కటై
కీచులాడుతూ నన్ను రక్కినా సరే !
తొణక్కుండా చెబుతున్నాడీ
అనంతయ్య రాద్ధాంతి.....
అవును !



ఏం పాపం చేసిందని
ఇంత అభాండాన్ని
మోస్తోంది ఇన్నాళ్ళూ
మాట పడిపోయిన ఆ కోతి ??

కోతి నుంచి పుట్టాడు
మానవుడూ అంటూ
కమ్మగా ఆ స్వర్గంలోనూ పాడినా
అదినిజం కాదమ్మా భానుమతి...

అనగనగా అప్పుడెప్పుడో
మనం ఈ నరకంలో లేనప్పుడు
ఇప్పుడున్న ఆ ఆడ కోతి
అప్పుడూ ఇక్కడున్నప్పటి సంగతి .....

కనగాకనగా ఎప్పటికప్పుడు
ఆ ఆడ కోతినే నాతిగా చేసి
చెడ చెరిచింది 'మానుషంగా'
కోతి నుంచి పుట్టని ఈ మగజాతి !!

ఎంత గింజుకుందో ఆ ఆడ కోతి...
ఎలా వేడుకుందో ఆ మూగ కోతి ...
ఇప్పటికీ మాట నేర్వలేదు దాని సంతతి...
మగాడితో అనుబంధాన్ని పెంచుకున్న
ఆ ఒక్క నాతి తప్పు...!!!

# శ్రీ నందుల రామకృష్ణ శర్మ


099490 02178 / 098484 12178
7718892178


rknandula@gmail.com

Advt.

**ముంబాయి మహానగరములో గృహ ప్రవేశ, శ్రీ సత్యనారాయణస్వామి వ్రతము, నక్షత్ర, నవగ్రహ, జప, తర్పణ, దాన, హోమ కార్యక్రమములు, వివాహ, ఉపనయనము, అపర కార్యక్రమములు, ఋగ్వేద, యజుర్వేధ ఆబ్ధీకములు, మాసికములు, సంవత్సరీకములు మరియు అన్ని పూజ కార్యక్రమమలకు సంప్రదించ గలరు.**

**తెలుగు వారికి రుచికరమైన ఆంధ్ర క్యాటరింగ్ లభించును.**
**అన్ని కార్యక్రమాలకు సౌకర్యము కలదు,**



## శ్రద్ధాంజలి





ఆంధ్రమహాసభ సీనియర్ జీవిత సభ్యులు శ్రీ వి.ఎన్. కస్తూరి గారు తేది 10 జులై, 2014 నాడు పరమపదించారు. కస్తూరి గారు ఆంధ్రమ హాసభకు పలు సేవలందించారు. దాదాపు 25 సంవత్సరాల పాటు ఆంధ్రమహాసభలో అడిటర్‌గా కూడా అమూల్యమైన సేవలు చేశారు.

వారి మృతికి ఆంధ్రమహాసభ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, వారి కుటుంబానికి ఆ భగవంతుడు ఈ విషాదాన్ని అధిగమించే ధైర్యాన్నివ్వాలని కాంక్షిస్తూ, కస్తూరి గారి ఆత్మకు చిరశాంతి కలగాలనీ ప్రార్థిస్తున్నాం.

# యెల్ది మాణిక్యాలు

-యెల్ది సుదర్శన్ పద్మశాలి
సెల్ - 098924 11067

సాహితీ దర్పణం

విజ్ఞాన వేదిక
చేపమందు శాస్త్రీయం
కాదంటుంది ప్రజల నమ్మకం
ప్రభుత్వ సమ్మతం...!

ఏ పార్టీకి బహుమతి
రాకున్న .. ప్రతిపక్షం
లేకున్న... ప్రభుత్వానికి
పగ్గాలుండవు...!

పిల్లలు చెడితే
తల్లిదండ్రుల లోపం
తల్లిదండ్రులు చెడితే
అలవాట్లు పాపం...!

ఎర్రబుగ్గ కారు
పదవి గెలిచిన వారికాశ..!
అంతటి ఆకర్షవంతుడవా...
అగ్రజుల అండ వుందా చూసుకో...!

కోతి చేతిలో
రొట్టెను పెట్టిన
రెండు పిల్లులకు
పంపకములో ఏమిరానట్లు
పచ్చిగడ్డి బగ్గుమనే
మంటలలో ఏర్పడిన
తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లను
కేంద్రం ఆదుకుంటుందా...
ఆడిస్తుందా...?

❀❀❀

# స్నేహబంధం

- అంబల్ల జనార్ధన్
సెల్ - 098676 67926

సాహితీ దర్పణం

రక్తం సాంద్రత,
నీటికంటే ఎక్కువే కావచ్చు
కాని, స్నేహబంధం
రక్త బంధం కన్నా గొప్పది.
రక్తబంధంతో పాటు స్థిరాస్తి,
చరాస్తి, పంపకాలు
పొరపొచ్చాలు,
మేమంటే మేమని చొచ్చుకు వస్తాయి
ధవళ స్నేహపు మంచులో
తేటతెల్లని నీటి స్వచ్ఛత
మలయ మారుతపు ఆత్మీయ స్పర్శ
కంటికి కానరాని బరువు బాధ్యతాపాశం
రక్తబంధంతో పెనవేసుకు పోతే,
స్నేహబంధపు ధర్మంలో, ఐచ్చిక
ఆప్యాయత తప్ప, కర్తవ్యపు నిర్భంధం లేదు.
కుటుంబ సభ్యులకు కూడా
తెలియని విషయాలెన్నో
స్నేహితుల ఎదుట పురులు విప్పుతాయి
రక్తసంబంధీకుల
మధ్య ఉన్న మొహమాటాలు, మర్మాలు
స్నేహితుల దగ్గరికొచ్చేసరికి,
దీపాన్ని చూసిన
చీకటిలా పటాపంచలవుతాయి
రక్తబంధం ఆర్థికబంధం కావచ్చు, కాని
స్నేహబంధం మాత్రం ఆత్మబంధమే
అందుకే పిలుస్తున్నాను, రండి
స్నేహపు పన్నీటిలో జలకాలాడుదాం
స్నేహ పాల బంధంతో 'పెరుగు'దాం...
గట్టి పడదాం..!!

❀❀❀

# మీ సేవలో.....

**ఆంధ్రమహాసభ అంటే మహారాష్ట్రలోని తెలుగు సంస్థలన్నింటికీ మాతృసంస్థలాంటిది. దశాబ్దాలుగా తెలుగుతనాన్ని పంచుతూ, పెంచుతూ ముంబయిలో తెలుగు కీర్తిని వెలిగిస్తున్న ఆంధ్రమహాసభకు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. దాదర్‌లాంటి అత్యంత ప్రధానమైన ప్రాంతంలో స్థాపించిన ఆంధ్రమహాసభ రెండు భవనాల సముదాయంతో విరాజిల్లుతోంది.**

. అయితే రాన్రానూ ఆ భవనాలు క్రమక్రమంగా శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. సరైన మరమ్మత్తులు నిర్వహించక పోవడం వల్ల, ఆధునిక సౌకర్యాలు అందించ కపోవడం వల్ల సేవారంగంలో కాస్త వెనకబడిపోతున్నాం.

తెలుగు కళలు, సాహిత్యం, సంగీతం, విద్య, వైద్య రంగాల్లో తనదైనరీతిలో సేవలందిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఎంతో కీర్తిని సొంతం చేసుకుంది. అలాంటి ఆదర్శవంతమైన సంస్థకు ధర్మకర్తలుగా సేవలందించడం మాకు లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాం. మేము పదవీ బాధ్యతలు చేపట్టినప్పట్నుండి ఆంధ్రమహాసభను నేటి అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నాం.

ఏదేని ఒక సంస్థలో అభివృద్ధి పనులు చేపట్టాలంటే ముందుగా ఒక ప్రణాళిక తయారుచేసుకోవాల్సి ఉంటుంది. దాంతోపాటే పూర్తిస్థాయిలో పారదర్శికంగా ఆ ప్రణాళికను అమలు చేయాల్సి ఉంటుంది. అంతేగాక అందుకు కావాల్సిన అనుమతులతో పాటు కొన్ని ప్రక్రియల్ని పూర్తిచేయాల్సి ఉంటుంది. ఆ దిశగా మేం గత కొన్ని నెలలుగా ప్రయత్నిస్తున్నాం. మేం చేసిన ప్రయత్నాల్ని, పనుల్ని ఈ సందర్భంగా మీ ముందు పెట్టాలని భావిస్తున్నాం.

## 01. కేటరింగ్:

మన ఆంధ్రమహాసభకు లభించే ఆదాయం లో కేటరింగ్ ఒక ప్రధాన అంశం అనేది తెలిసిందే. ఈ వ్యవస్థను పూర్తిగా పారదర్శికంగా ఉంచాలనీ, ఆంధ్రమహాసభకు అదనపు ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలనీ, మే నెలలో మేం బహిరంగ టెండర్లను ఆహ్వానించాం. ఎవరికీ ఎలాంటి సందేహాలు ఉండకూడదనీ, ఎక్కడా ఎలాంటి లొసుగులు లేకుండా వార్తాపత్రికల్లో, మన దర్పణంలో కూడా టెండర్ నోటీసుల్ని ప్రచురించాం. దాదాపు పది మంది కేటరర్స్ టెండర్స్ సమర్పించారు. జులైనెలలో ఒక ప్రత్యేక సమావేశంలో వివిధ సంస్థల నుండి వచ్చిన ఆ టెండర్లను కేటరింగ్ సబ్ కమిటీ సమక్షంలో పరిశీలించాం. ఆంధ్రమహాసభ తరపున విధించిన షరతులకు, నిబంధనలకు అనుకూలంగా ఉండి అన్నింటికీ సమ్మతించిన మయూర్ కేటరర్స్‌ను రెండు సంవత్సరాల అవధి కోసం నియమించడం జరిగింది. ఈ కార్యావధి 1 జులై 2014 నుండి 31 మార్చి 2016 వరకు అమలులో ఉంటుంది. ప్రతి సంవత్సరానికి రూ॥లు 45 లక్షలు మయూర్ కేటరర్స్ మన ఆంధ్రమహాసభకు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. ఈ మొత్తం అంతా ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. అంతేగాక, మహాసభ జీవిత సభ్యులకు ప్రతి అంశంలో 25 శాతం రాయితీని (డిస్కౌంట్) కల్పించాల్సి ఉంటుంది అనే నిబంధన కూడా ఒప్పందంలో భాగంగా అమలు చేశాం.

గతంలో కేటరర్ నుండి మన ఆంధ్రమహాసభకు ప్రతి సంవత్సరం రూ॥లు 36 లక్షలు మాత్రమే లభించేవి. కానీ మహాసభను ఆర్థికంగా బలోపేతం చేయాలనే మహత్తర లక్ష్యంతో మయూర్ కేటరర్స్‌తో ఎక్కువ మొత్తానికి ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ ప్రక్రియ అంతా కూడా ఎంతో పారదర్శికంగా నిర్వహించడం మాకు సంతృప్తి కలిగించింది.

## 02. జింఖానా..(జిమ్/వ్యాయామశాల):

మన ఆంధ్రమహాసభ బేస్‌మెంట్‌లో జింఖానా ఉందనే విషయం కూడా మీకు తెలిసిందే. అయితే

కొన్ని సంవత్సరాలుగా జింఖానా నిర్లక్ష్యానికి గురవుతోంది. వ్యాయామానికి సరైన ఆధునిక పరికరాలు లేకపోవడంతో సభ్యులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అందుకే జింఖానాను ఆధునీకరించాలనీ సంకల్పించాం. అందులో భాగంగా జింఖానా నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులకు, సంస్థలకు అప్పగించాలనీ అనుకుంటున్నాం. సభ్యుల హక్కులకు, అధికారాలకు, గౌరవానికి ఎలాంటి భంగం కలిగించని రీతిలో షరతులు, నిబంధలను విధించి కేవలం నిర్వహణ బాధ్యతను మాత్రమే అప్పగించాలనీ భావిస్తున్నాం.

జీవిత సభ్యులకు జింఖానాలో తగిన డిస్కౌంట్‌ను కల్పించే విధంగా ఆసక్తి ఉన్నవారితో ఒప్పందం చేయాలనుకుంటున్నాం.

ఈ విషయంలో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఎవరైనా తెలుగు వ్యక్తులు కానీ, సంస్థలు కానీ జింఖానా బాధ్యతను నిర్వహించేందుకు సిద్ధంగా ఉంటే వీలైనంత త్వరలో మహాసభ ధర్మకర్తల మండలి కార్యదర్శి గారిని సంప్రదించాలనీ కోరుతున్నాం. ఆధునిక పరికరాలను ఏర్పాటు చేసి, మహాసభకు ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, పైగా అదనపు ఆదాయాన్ని అందించే విధంగా ఒక విధానాన్ని రూపొందిస్తున్నాం. ఆసక్తి ఉన్న వారు మిగతా వివరాల కోసం సంప్రదించాలనీ మనవి చేస్తున్నాం.

## 03. స్ట్రక్చరల్ ఆడిట్:

ప్రతి మనిషి తన ఆరోగ్యాన్ని రక్షించుకునేందుకు నిర్ధారిత సమయంలో పరీక్షలు చేయించుకున్నట్లే భవనాలను కూడా పరీక్షించేందుకు ఒక ప్రక్రియ ఉంటుంది. దీని వల్ల భవనాల పటిష్టత, నాణ్యత లాంటి వివరాలు తెలుస్తా యి. తద్వారా కావాల్సిన మరమ్మత్తులు చేపట్టేందుకు వీలవుతుంది. ఎందుకో తెలియదు కానీ చాలా ఏండ్ల నుండి ఆంధ్రమహాసభ భవనాల నాణ్యతాప్రమాణాల పరీక్షలు నిర్వహించలేదు.

అయితే ఇటీవలే మేం మన భవనాల నాణ్యతాప్రమాణాల పరీక్షలు నిష్ణాతులైన (స్ట్రక్చరల్ ఇంజినీర్స్) వారితో పూర్తి చేయించాం. త్వరలోనే ఆంధ్రమహాసభలో నిర్వహించబోయే సర్వసభ్యసమా వేశంలో ఈ వివరాలన్నింటిని సమర్పించి, సభ్యుల అనుమతితో భవన మరమ్మత్తుల కార్యక్రమాన్ని చేపడతామనీ మనవి చేస్తున్నాం.

## 04. మహాసభ ప్రవేశ ద్వారం నిర్మాణం:

ఏ సంస్థకైనా ప్రవేశద్వారం ఎంత ఉన్నతంగా ఉంటే సందర్శకులను అది అంతగా ఆకర్షిస్తుంది. మన మహాసభ ప్రవేశద్వారాన్ని కూడా సరికొత్తగా నిర్మించాలనీ సంకల్పించాం.

తెలుగు కళలను, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ ప్రవేశ ద్వారాన్ని నిర్మించేందుకు ప్రణాళికను సిద్ధం చేశాం.

అభివృద్ధి పనులకు అంతం అంటూ ఉండదు. అది అనునిత్యం జరిగే పరిణామ క్రమం. మా వంతుగా మేం ఆంధ్రమహాసభను వీలైనంత వరకు ఆధునిక అవసరాలకు సరిపడేలా, సౌకర్యవంతంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. అందుకు మా ప్రయత్నమొక్కటే సరిపోదు. మీ అందరి సహాయ సహకారాలు కూడా అనివార్యంగా భావిస్తున్నాం. అవి తప్పకుండా మాకుంటాయని విశ్వసిస్తున్నాం..

సదా మీ సేవలో...

ధన్యవాదములతో...



**సంగం ఏక్‌నాథ్**
ధర్మకర్తల మండలి చైర్మెన్



**మంతెన రమేశ్**
ధర్మకర్తల మండలి కార్యదర్శి

●●●

## ఒక మనవి

ఆంధ్రమహాసభ సభ్యులందరికీ సరికొత్తగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని సంకల్పించాం. కావున సభ్యులందరు ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో తమ వివరాలన్నీ స్పష్టంగా ఇంగ్లీష్ భాష లో పెద్ద అక్షరాల్లో పూర్తి చేసి పంపించాలనీ మనవి. వీలైతే ఇదే కూపన్‌ను కట్ చేసి, లేకుంటే ఈ వివరాలన్నీ తెల్లకాగితంపై వివ రంగా రాసి మహాసభ కార్యాలయానికి అందచేయాలనీ మనవి.

పేరు:-------------------------------

పుట్టిన తేదీ:--------రక్తపు గ్రూపు:------------

చిరునామా:----------------------------

ఫోన్ / సెల్‌నం:-------------------------

మెయిల్:----------------------------

పీజీ/ ఎల్‌జీ/ ఎల్ఎల్ క్రమసంఖ్య------

**తాజా ఫోటో ఒకటి జతచేయగలరు.**

## జరిగిన కార్యక్రమాల 'దర్పణం'



**తేది**
**09.09.2014**
**మంగళవారం**

## "ఎన్నీల ముచ్చట్లు"

**సా॥ 7.00 గం॥ నుండి**

ప్రతి నెల నిర్వహించే ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమాన్ని ఈ నెల కూడా నిర్వహిస్తున్నాం. ఆరబోసిన వెన్నెల్లో తడిసిపోతూ, ఆరుబయట కవులంతా కలిసి తెలుగు సాహిత్యం, తెలుగు కవిత్వం, తెలుగు సంగీతం గురించి చెప్పుకునే ప్రక్రియ మనసుకు ఎంతో హాయిని కలిగిస్తుంది.

ప్రకృతి సంపదకు దూరమై ముంబయిలాంటి వేగవంతమైన నగరంలో ఉంటున్న మన నగరవాసులకు ఇలాంటి కార్యక్రమాలు తప్పకుండా ఉత్తేజాన్ని కలిగిస్తాయనీ మేం నమ్ముతున్నాం.

ఈ కార్యక్రమానికి తెలుగు సాహితీవేత్తలు, భాషాభిమానులు, కవులు, రచయితలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనీ కోరుతున్నాం.

---

## జరగబోయే కార్యక్రమాల 'దర్పణం'





కళలకు కాణాచి అయిన మన భారతదేశంలో ఎందరో కళాకారులు మన ప్రాచీన నృత్యకళతో ప్రపంచవ్యాప్తంగా విజయకేతనాన్ని ఎగరవేస్తూ మన దేశప్రతిష్టను పెంచుతున్నారు. ఆంధ్రమహాసభ కూడా మన సాహితీసంస్కృతుల పరిరక్షణలో భాగంగా మన కళల్ని ప్రోత్సహించేందుకు ఎన్నో విధాలుగా ప్రయాసలు చేస్తోంది. పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ముంబయి పరిసర నగరాల్లోని తెలుగు ప్రజలను అలరిస్తోంది.

ఇదే పరంపరలో తేది 13 సెప్టెంబర్, 2014, శనివారం, సా॥6.00 గం॥ల నుండి. నృత్యప్రదర్శన నిర్వహిస్తోంది. ప్రముఖ నృత్య కళాకారులు, సినీరంగ నాయికలైన హేమామాలిని, జయప్రద, మీనాక్షి శేషాద్రి తదితరులతో కలిసి దుబాయి, మలేషియా, సింగాపూర్ తదితర దేశాలతో పాటు మన దేశంలోని పలు నగరాల్లో తన నృత్యప్రదర్శనలతో జనాల్ని మెప్పించి, నృత్యశివాలి, నృత్య విశారద తదితర బిరుదులు పొంది ఎంతో ఘనకీర్తి సాధించిన కడుమూరి రమేశ్ కోలి నేతృత్వంలో ఆయన బృందం వారిచే ఒక అద్భుతమైన నృత్యప్రదర్శన ఏర్పాటు చేస్తోంది.

గురువు ఆచార్య పార్వతీకుమార్ వద్ద శిష్యరికం చేసిన రమేశ్‌గారు ఒకవైపు భరతనాట్యం, కూచిపూడి, కథక్, ఒడిస్సీ తదితర శాస్త్రీయ నృత్యాలతో పాటు మరోవైపు ఆధునిక నృత్యప్రక్రియలైన పాప్ డాన్స్ తదితర అంశాల్లో కూడా ప్రావీణ్యం సంపాదించారు. నృత్యకళాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అనే సంస్థను స్థాపించి తనవంతుగా కళారంగానికి సేవలందిస్తున్నారు.



ఈ కార్యక్రమానికి మీరంతా విచ్చేసి విజయవంతం చేసి ఆనందడోలికల్లో తేలిపోవాలనీ అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వేంకటేశ్, సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య, సంయుక్త కార్యదర్శి రాధమోహన్ మనవి చేస్తున్నారు.




తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన పండగల్లో దసరా ఒకటి. దసరా పండగను తెలుగువారు ఎంతో భారీగా నిర్వహిస్తారు. దుష్టశిక్షణ శిష్టరక్షణకు ప్రతీకైన దసరా పర్వదినాన పలు వేడుకలు నిర్వహించి తెలుగువారు ఆ రోజంతా ఉత్సాహంగా గడుపుతారు. పల్లెల్లో పలు వైవిధ్యభరితమైన కార్యక్రమాలు నిర్వహించి సంబురాలు చేసుకుంటారు.

తెలుగు సాంప్రదాయాల్ని తు.చ తప్పకుండా పాటిస్తూ పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు తనవంతుగా ఇతోధికంగా తెలుగతనాన్ని పరిరక్షిస్తున్న మన ఆంధ్రమహాసభలో కూడా ఈ దసరా సంబురాల్ని నిర్వహిస్తున్నాం.


మహిళాశాఖ అధ్వర్యంలో 29 సెప్టెంబర్ నాడు మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ కార్యక్రమాల్ని నిర్వహించాలని సంకల్పించాం. ఈ దసరా సంబురాల్లో మహిళల కోసం బొమ్మల కొలువు, కోలాటాలు, బతుకమ్మ పాటలు తదితర వేడుకల్ని జరుపుకుంటాం. అంతేగాక శ్రీమతి బొడ్డుపల్లి కమలాదేవిగారి పేరు మీద మహిళలకు మంగళకరమైన పసుపు కుంకుమలు కూడా ప్రదానం చేయబడతాయి.





దాంతో పాటే శ్రీమతి లక్ష్మీ మోహన్ గారిచే భక్తిగీతాలాపనలు కూండా ఉంటాయి. వినోదం, విజ్ఞానంతో పాటు మన తెలుగువారి సంస్కృతీసాంప్రదాయాల్ని ప్రతిబింబించే ఈ వేడుకలు మీకు తప్పకుండా నచ్చితీరుతాయని భావిస్తూ, ఈ కార్యక్రమంలో మహిళలంతా సకుటుంబ సపరివారంగా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ మహిళాశాఖ అధ్యక్షురాలు శ్రీమతి పద్మ రాజ్‌కుమార్, కార్యదర్శి యత్తం లత విజ్ఞప్తి చేస్తున్నారు.







తెలుగు భాందవులందరికీ

నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు



**Venkateshwar Yapuram**
General Secretary
The Bombay Andhra Mahasabha & Gymkhana





**Adepu Srihari**
President



**Arutla Mallaiah**
General Secretary



**Talakokkula Subhash**
Treasurer



**Chatla Ramrysh**
Org Sec

## Padmashali Mitra Mandali, Mumbai

"**Darpanam**" The official inhouse monthly news letter of "The Bombay Andhra Mahasabha & Gymkhana"
*(For Members only)* August 2014


# HORIZON GROUP

Builders & Developers





A-245, Balaji Bhavan,
Plot No. 42A,
Sector-11,
CBD Belapur,
Navi Mumbai - 400 614

**Tel.: 022-27560442**
**E-mail: reddymk@gmail.com**
**www.horizonlivingspaces.com**

Advt.